నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకిష్ణ  సంపుటి: 3  సంచిక: 199  మంగళవారం, 12 నవంబర్, 2024  పేజీలు - 8  వెల : 3/-







## ప్రపంచానికి అన్నం పెట్టేలా తెలంగాణ



- బంగ్లాదేశ్, ఫిలిప్పీన్స్ దేశాలకు బియ్యం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

## ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలనం

ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన పరిణామం చోటు చేసుకుంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకు అధికారులే జైలుకు వెళ్లగా.. ఇప్పుడు నేతల వంతు వచ్చింది. తాజాగా నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు ఈ కేసులో సమన్లు జారీ చేశారు పోలీసు ఉన్నతాధికారులు. ఇవాళ జూబ్లీహిల్స్‌లోని పోలీస్ స్టేషన్‌కు రావాలంటూ నోటీసులు ఇచ్చారు పోలీసులు. మాజీ ఎమ్మెల్యేకు నోటీసులు జారీ అవడంతో రాజకీయవర్గాల్లో సంచలనం రేకెత్తుతోంది. మొదటిసారిగా ఫోన్ ట్యాపింగ్ కేసులో రాజకీయ నాయకుడికి నోటీసులు జారీ కావడంతో.. ఉత్కంఠ నెలకొంది. నెక్ట్స్ నోటీసులు అందుకునేది ఎవరా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

# తెలంగాణ రైతులకు బిగ్ న్యూస్



- అప్పటికల్లా అకౌంట్లలోకి డబ్బులు జమ
- సర్కార్ కసరత్తు వేగవంతం
- ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేసినా రైతుల్లో ఇప్పటికీ నిరాశే ఉందని గ్రహించిన రేవంత్ రెడ్డి సర్కార్.

## రైతులను ఇబ్బందులకు గురిచేస్తే ఊరుకునేది లేదు

- అటువంటి వ్యాపారులపై అవసరమైతే ఎస్మా
- సీఎం రేవంత్ స్ట్రాంగ్ వార్నింగ్
- ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదని సీఎం రేవంత్ హెచ్చరించారు.



## మానవత్వం చాటుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్



- సమయానికి దేవునిలా వచ్చి యువతి ప్రాణం నిలబెట్టి..!
- ప్రమాదవశాత్తు ఆమె జుట్టు లారీ చక్రాల కింద ఇరుక్కుని బయటకు రాలేని క్లిష్ట పరిస్థితుల్లో ఉండిపోయింది.
- అదే సమయంలో అటుగా వెళ్తున్న బండి సంజయ్.. స్పందించి ఆమె ప్రాణాలు కాపాడారు.

## నగలు కనిపించటం లేదని పోలీసులకు ఫోన్



- ఇంటిని జల్లెడ పట్టిన పోలీసులు
- చెత్తబుట్టలో ప్రత్యక్షమైన నగలు

## కలెక్టర్‌పైనే చేయి చేసుకున్న మహిళా రైతు

వికారాబాద్, నవంబర్ 11: జిల్లాలోని లగ్గిచర్లలో ఫార్మా విలేజ్‌పై అభిప్రాయ సేకరణ తీవ్ర ఉద్రిక్తంగా మారింది. కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై మహిళా రైతు చేయిచేసుకుంది. వెనుక నుంచి కలెక్టర్ భుజంపై కొట్టడం కలకలం రేపింది. ఫార్మా విలేజ్‌కు వ్యతిరేకంగా రైతులు ఆందోళనకు దిగారు. కలెక్టర్, అధికారుల కార్లపై రాళ్లు రువ్వారు. రైతుల దాడిలో మూడు వాహనాలు ధ్వంసమయ్యాయి. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని లగ్గిచర్ల, పోలేపల్లి, హీకంపేట మూడు గ్రామాల్లో ఫార్మా విలేజ్‌ను ఏర్పాటు చేసేందుకు మూడు వేల ఎకరాల సేకరణ కోసం అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చాలా మంది రైతులు భూములను స్వచ్ఛంధంగా ఇచ్చేశారు. అయితే లగ్గిచర్ల గ్రామంలో ముందుగా ప్రజాభిప్రాయ సేకణ చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. గ్రామానికి రెండు కిలో మీటర్ల దూరంలో తాత్కాలిక సభను నిర్వహించేందుకు అధికారులు యత్నించారు. అయితే గ్రామానికి దూరంగా ఉండటం వల్ల రైతులు, గ్రామస్థులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.


## మానవత్వం చాటుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్

- సమయానికి దేవునిలా వచ్చి యువతి ప్రాణం నిలబెట్టి..!
- ప్రమాదవశాత్తు ఆమె జుట్టు లారీ చక్రాల కింద ఇరుక్కుని బయటకు రాలేని క్లిష్ట పరిస్థితుల్లో ఉండిపోయింది.
- అదే సమయంలో అటుగా వెళ్తున్న బండి సంజయ్.. స్పందించి ఆమె ప్రాణాలు కాపాడారు.




## త్వరలోనే ఉప్పల్- నారపల్లి

# ఫ్లైఓవర్ పూర్తి

- మంత్రి కీలక ప్రకటన..!
- ఏళ్లుగా ఎదురుచూస్తున్న హైదరాబాద్ వాసులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుభవార్త వినిపించారు.
- ఈ ఫ్లైఓవర్ పనులను 18 నెలల్లో పూర్తి చేసి.. ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి తెలిపారు.
- కనీసం 7 కిలోమీటర్ల ఫ్లైఓవర్ కూడా వేయలేకపోయారంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



## ఒకటి మోదీ పరివార్..

### రెండోది గాంధీ పరివార్.. సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకురావడంలో మైనారిటీలు కీలక పాత్ర పోషించారని, హిందూ , ముస్లింలు తెలంగాణ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటి వారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. మీరంతా అండగా ఉంటే విద్య, వైద్యం, ఉపాధి విషయంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించుకుందామని అన్నారు. సోమవారం రవీంద్రభారతిలో జాతీయ విద్యా దినోత్సవం, మైనార్టీ సంక్షేమ దినోత్సవ వేడుకలు జరిగాయి... ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఉన్నవి రెండే పరివార్లు అని, ఒకటి మోదీ పరివార్ రెండోది గాంధీ పరివార్ అని అన్నారు. ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేందుకు మోదీ పరివార్ పనిచేస్తోందని, దేశ సమైక్యతకు గాంధీ పరివార్ కృషి చేస్తోందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం




సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేటతారా ప్రభుత్వ కళాశాల లో ఎన్ఎస్ఎస్ విభాగాలు, జీవ సాంకేతిక శాస్త్రం మరియు జీవశాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాలలో క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న జీవశాస్త్ర అధ్యాపకులు మరియు ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ సదయకుమార్ మాట్లాడుతూ జీవకణాలు నియంత్రణ కోల్పోయి అవిచ్ఛిన్నంగా విభజన చెందడాన్ని క్యాన్సర్ అంటామని, ఒకే చోట నియంత్రణ లేకుండా కణుతులు ఏర్పడితే వాటిని శాస్త్ర చికిత్స ద్వారా తొలగించవచ్చని, అలాకాకుండా శరీరంలో మిగతా భాగాలలోకి వ్యాప్తి చెందుతూ ఉంటే వాటి వ్యాప్తి తీరును బట్టి వివిధ రకాలుగా పిలుస్తామని తెలిపినారు. క్యాన్సర్ అంటే భయపడాల్సిన పనిలేదని ప్రోస్టేట్ ,థైరాయిడ్, బ్రెస్ట్ క్యాన్సర్లు వచ్చినప్పుడు శాస్త్ర చికిత్స ద్వారా నయం చేయవచ్చని, క్యాన్సర్ ప్రారంభ దశలో ఉంటే రేడియేషన్ తెరపి, కెమోతెరపి, సర్జరీ మొదలగు పద్ధతుల ద్వారా నయం చేయవచ్చని తెలిపినారు. మన ఆహారపు అలవాట్లను మార్చుకొని జంక్ ఫుడ్ కు దూరంగా ఉండి, మన జీవనశైలిని మార్చుకుంటే క్యాన్సర్ వ్యాధికి దూరంగా ఉండవచ్చు అని తెలిపినారు, ప్రస్తుతం మనం వాడే ఆహార పదార్థాలలో కొన్ని క్యాన్సర్ కారకాలు ఉంటాయని వాటి విషయములో జాగ్రత్తగా ఉండాలని విపరీతమైన ఉపకాయం, మద్యపానం, శారీరిక శ్రమ లేకపోవడం వంటి వాటి వల్ల 10 శాతం క్యాన్సర్ మరణాలు సంభవిస్తున్నాయని 22 శాతం క్యాన్సర్ మరణాలకి పొగాకు వాడడం కారణమని తెలిపినారు.

మనము పరిపూర్ణమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా అన్ని క్యాన్సర్ వంటి అన్ని రకాల వ్యాధులకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చునని తెలిపినారు. ఈ కార్యక్రమములో జీవ సాంకేతిక విభాగ అధిపతి డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సదయ్య కుమార్ డాక్టర్ జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# తారా కళాశాలలో జాతీయ విద్యా దినోత్సవం




సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట తారా ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు సామాజిక శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జన్మదిన పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. స్వాతంత్ర సమరయోధుడు, భారతరత్న, స్వతంత్ర భారత మొదటి విద్యా శాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ భారత దేశంలో విద్యారంగ అభివృద్ధికి పునాదులు వేసి విద్యారంగం వేగంగా అభివృద్ధి చెందడానికి దేశంలో ఐఐటీల ఏర్పాట్లు విశ్వవిద్యాలయ గ్రాండ్స్ కమిషన్ ఏర్పాట్లు ప్రముఖ పాత్ర నిర్వహించి విద్యారంగా అభివృద్ధికి కృషిచేసిన విద్యావేత్తన్ని తెలిపినారు. నిరక్షరాస్యతను నిర్మూలించడానికి విద్యారంగంలో మార్పులను తీసుకుని రావడమే కాక మహిళల విద్యను ప్రోత్సహించడానికి అనేక సంస్థలను స్థాపించిన వ్యక్తి అబ్దుల్ కలాం ఆజాద్ అని తెలిపినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ కార్యాలయ అధికారి అనురాధ మాట్లాడుతూ విద్యా అనేది మానవునిలో అజ్ఞానాన్ని తొలగించి పెంపొందిస్తుందని, విద్య యొక్క ప్రాధాన్యతను గుర్తించి దేశంలో విద్యా ఉన్నత విద్యా సంస్థలను స్థాపించి విద్యారంగా అభివృద్ధికి నిరంతరము కృషిచేసిన విద్యావేత్త మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ అని తెలిపినారు. తాను విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత దేశంలో విద్యా రంగంలో సమూలమైన మార్పులను తీసుకుని వచ్చి భారతదేశాన్ని ప్రపంచ దేశాలలో విద్యారంగంలో ముందు స్థాయిలో ఉండడానికి అబ్దుల్ కలాం ఆజాద్ కారణమని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి జగదీశ్వర్ ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సదయ కుమార్ డాక్టర్ సుమతి దేవి, డాక్టర్ వాణి చరిత్ర అధ్యాపకులు డాక్టర్ వాణి, అర్థశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ అనురాధ ఇతర అధ్యాపక బృందము తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్విమ్మింగ్ కోచ్ గా నియమించాలని కలెక్టర్ కు విజ్ఞప్తి.




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీమాణిక్యం.. సంగారెడ్డి పట్టణంలో ఉన్న స్విమ్మింగ్ పూల్ రాజు పార్కులో ఉన్నటువంటి స్విమ్మింగ్ పూల్ లో కోచ్ ను నియమించాలని కోరుతూ విద్యార్థులు పలువురు అదనపు కలెక్టర్ మధురికి సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఇక్కడ సిమ్మింగ్ కోష్ గా ఉన్న శ్రీనివాస్ మూడు నెలల క్రితం పదోన్నతి పై కరీంనగర్ క్రీడాభివృద్ధి అధికారిగా వెళ్లినట్లు విద్యార్థులు తెలిపారు. విద్యార్థుల మనవి ఏమనగా చిన్నప్పటి నుంచి సిమ్మింగ్ నేర్చుకుంటే రాబోయే తరాలకు కూడా సిమ్మింగ్ క్రీడలు గాని ఇతర ఈతల గాని వాగులు బావులు ఉన్న దైర్యంగా నడవ గల శక్తి ఉంటుందని విద్యార్థులు తెలిపారు. కోచి లేకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు అలాగే అదనం కలెక్టర్కు మధురికి సోమవారం మేడం మాకు కచ్చితంగా కోర్చి కావాలని వారు స్పష్టంగా చెప్పినట్లు విద్యార్థులు పేర్కొన్నారు.

# చెందిప్ప మరకత శివాలయానికి పోటెత్తిన భక్తులు

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం లోని చందిప్ప గ్రామంలో 11వ శతాబ్దపు శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో కార్తీకమాసం రెండవ సోమవారం పురస్కరించుకొని భక్తులు వేకువజామున నుంచే ఆలయానికి చేరుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులు ఆలయ ప్రాంగణంలో 365 ఒత్తులు ఉసిరి దీపం వెలిగించి కార్తిక సోమవారాన్ని ఘనంగా జరుపుకున్నారు ఆలయ పూజారి సాయి శివ, ప్రమోద్ మాట్లాడుతూ ఉదయం నుండే భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని భక్తులు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు అని అన్నారు.



# నవంబర్ 11న కదలిరండి కదలిరండి అవినీతిని అంతం చేసేందుకు జంతర్ మంతర్ వద్దకు కదలిరండి

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట ఢిల్లీలో ఎర్రకోట వద్ద జాతీయ జెండా నినాదాలతో తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆత్మ గౌరవాన్ని కాపాడడం కోసం, తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం గత పాలకుల అవినీతిని అంతం చేసేందుకు శ్రీకారం చుట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలుపుతూ మాట్లాడుతున్న బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యాన్ని మొండి వైఖరిని అంతం చేసేందుకు నడుం బిగించి ఎర్రకోటలో స్వాతంత్ర సమరయోధుల ఆశయ స్ఫూర్తితో క్షేత్రస్థాయిలో స్వాతంత్ర సమరయోధుల మెగా పిరమిడ్ నిర్మాణాన్ని నిర్మించాలని నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు స్వాతంత్ర సమరయోధుల సాహిత్యాన్ని నర నరాల్లోకి అందించాలని త్రివర్ణ మూడు రంగుల జెండాను ఊపుతూ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాష్ రెడ్డి కి, మైనంపల్లి హనుమంతరావు మధు యాష్ కి గౌడ్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఫెరోజ్ ఖాన్ సంపూర్ణంగా మద్దతు తెలుపుతూ ఎక్కడ తగ్గకుండా అష్టదిక్పాలకు లాగా తెలంగాణ రాష్ట్రంలో అవినీతిపరులకు గుణపాఠం చెప్తూ అభివృద్ధి పథంలో ముందుకెళ్లడం ఎంతో ఆనందదాయకమని అందుకు ఎల్లవేళలా తెలంగాణ నాలుగు కోట్ల ప్రజా పక్షాన ఉంటానని తెలియజేశారు. ఈ సందర్భంలో పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా మెదక్ కాంటెస్టెడ్ ఎంపీ జి సాయ గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర విలువలు తెలుసుకొని నాయకులు, అధికారులు తెలంగాణ నాలుగు కోట్ల ప్రజానీకానికి సంపూర్ణ న్యాయం చేసే దిశలో ముందుకు కొనసాగాలని అందుకు త్రివర్ణ జండా నినాదం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా పిఎస్ఎస్ఎమ్



అధ్యక్షులు పి.సంగమేశ్వర్, పిరమిడ్ ధ్యాన గురువు బోధన్ సాయిల్ మాస్టర్,తెలంగాణ మహిళా సంఘాల నాయకురాలు పి.ఎఫ్.ఐ చైర్ పర్సన్ నిర్మల రాణి, యువజన సంఘాల నాయకులు శ్రీకాంత్, విద్యార్థులు మరియు వివిధ సంఘాల సంఘసంస్కర్తలు పాల్గొని నవంబర్ 11వ తేదీన జంతర్ మంథర్ వద్ద జరగబోయే సత్యమేవ జయతే మహా పిరమిడ్ ధ్యాన ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# బస్తీ దవాఖాననూ సందర్శించినా చైర్మన్ చంద్రారెడ్డి...



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని వికాస్ నగర్ కాలనీ పల్లె బస్తీ దావఖాన ను నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి సందర్శించారు. దవాఖానలో సదుపాయాలా గురుంచి డాక్టర్ నీ అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ లో అన్ని సౌకర్యాలు, మందులు ఉన్నాయా లేవా బీపీ టాబ్లెట్, షుగర్ టాబ్లెట్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని డాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

# లింగాయత్ జిల్లా కోశాధికారిగా పోలీస్ సంతోష్ కుమార్



పుల్కల్// వాస్తవ తెలంగాణ న్యూస్ నవంబర్ 11 సంగారెడ్డి జిల్లా కోశాధికారిగా పోలీస్ సంతోష్ కుమార్ ఎన్నికయ్యారు సోమవారం జహీరాబాద్ జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు పుల్కల్ మండలం పెద్ద రెడ్డి పెట్ గ్రామానికి చెందిన పోలీస్ సంతోష్ కుమార్ వీర శైవ లింగాయత్ ల సంక్షేమానికి చేస్తున్న సేవలను గుర్తించి జిల్లా కార్యవర్గంలోకి తీసుకున్నారు సంతోష్ కుమార్ గతంలో జిల్లా ఉపాధ్యక్షుడిగా జిల్లా యువజన విభాగం అధ్యక్షుడిగా పనిచేశారు ఆయనతోపాటు జిల్లా గౌరవ అధ్యక్షుడిగా సులుగంటి సిద్దేశ్వర్ ప్రధాన కార్యదర్శులుగా ఇప్పంపల్లి నరసింహులు కొంక రాజేశ్వర్, కార్యనిర్వాక అధ్యక్షులుగా పట్లోళ్ల చంద్రశేఖర్ ఎన్నికయ్యారు రెండు సంవత్సరాలపాటు కొనసాగనున్న వీరంతా ఈనెలఖరిలో పదవి ప్రమాణ స్వీకారం చేయనున్నారు ఈ ఎన్నికలకు పరిశీలకుడిగా జిల్లా కమిటీ సభ్యుడు ప్రముఖ న్యాయవాది సిహెచ్ బసవరాజ్, శివచంద్ర కుమార్ పాటిల్, వ్యవహరించారు

# ధాన్యం సేకరణ వివరాలను జాగ్రత్తగా నమోదు చేయండి

**– జిల్లా గ్రామ గ్రామీణ అభివృద్ధి అధికారి జ్యోతి**

చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి నవంబర్ 1 ధాన్యం సేకరణలో తప్పులు దొర్ల కుండ వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జ్యోతి తెలిపారు చౌటకూర్ మండలంలోని వెండి కోల్, వెంకట కిష్టాపూర్, ఉప్పరిగూడెం బొమ్మ రెడ్డి గూడెం గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాలను సోమవారం సందర్శించారు కొనుగోలు కేంద్రంలో రైతులు ధాన్యం తెచ్చిన రైతుల పేర్ల నమోదులో తప్పులు దొర్లితే బిల్లులు చెల్లింపు సమయంలో రైతులకు ఇబ్బందులు ఎదురవుతాయని పేర్కొన్నారు ముందస్తుగా రైతుకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఆన్లైన్లో నమోదు చేశాక ఎన్ని క్వింటాల ధాన్యం కాంటా చేశారో రైతులకు తెలిసేలా బిల్లులు అందజేయాలన్నారు పంటల రికార్డులను సక్రమంగా నమోదు కాకపోవడంతో సమస్యలు ఎదురవుతున్నాయని రైతుల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని ఆమె తెలిపారు ఏ లాంటి పొరపాట్లు జరిగిన వివాహకులదే బాధ్యత అని స్పష్టం చేశారు ఎప్పటికప్పుడు కొనుగోలు చేసిన ధాన్యాన్ని కాంటా చేసి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలన్నారు ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా సాగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే సమన్వయం చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు వరి ధాన్యంలో తేమ శాతం రికార్డులు నిర్వహణ తీరును పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు కార్యక్రమంలో డిపిఎంలు జయశ్రీ తల్వార్ మల్లేశం, ఏపీఎం శివలక్ష్మి, సిపిలు శేఖర్ శ్రవణ్ తదితరులు ఉన్నారు



# విద్యార్థులు రెండు సంవత్సరాలు లక్ష్యం నిర్దేశించుకుని చదవాలి.




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.. సంగారెడ్డి పట్టణంలో విద్యార్థుల లక్ష్యం నిర్దేశించుకుని చదవాలని సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ అన్నారు. సంగారెడ్డి పట్టణంలో ఇష్ట జూనియర్ కళాశాల నూతన భవనాన్ని సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఇష్టంతో చదువుకోవాలి అని సూచించారు. రెండు సంవత్సరాలు సెల్ఫోన్ కు దూరంగా ఉండాలని రెండు సంవత్సరాలు ఇంటర్మీడియట్ కష్టపడి చదివి ఉన్నత పదవులు పొందాలని ఆయన తెలిపారు. విద్యార్థులకు నిర్దేశించినటువంటి పరిజ్ఞానాన్ని పెంపొందించి విద్యా జ్ఞానం అన్ని ఇంటర్మీడియట్ లోనే ఉంటాయని ఆయన తెలిపారు. రెండు సంవత్సరాలు ఫోన్ ముట్టకుండా ఫోన్ చూడకుండా కష్టపడి చదివితే అన్ని లక్షణాలు మన దగ్గరికి వస్తాయని ఆయన తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి కృషి చేసిన విద్యావేత్తల నిరక్షరాస్యతను నిర్మూలించడానికి విద్యారంగంలో మార్పులను తీసుకురావాలని ఆయన తెలిపారు. విద్య అనేది మానవులు అజ్ఞానాన్ని తొలగించి పెంపొందిస్తుందని విద్య యొక్క ప్రాధాన్యతను గుర్తించి దేశంలో విద్య ఉన్నత విద్య సంస్థలను స్థాపించి ధరంగంగా అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని ఆయన తెలిపారు. విద్యార్థులు ఎప్పుడు సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలి మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# కంది మండలం టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... సంగారెడ్డి జిల్లా కంది మండలం టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపి కేకు కట్ చేయించారు. తదనంతరం శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి జన్మదిన శుభాకాంక్షలు జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఆయనకు ఆశీర్వాదం చేశారు. జన్మదిన వేడుకల్లో మాజీ సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, ప్రభాకర్, ఆర్ వెంకటేశ్వర్లు, సుధీర్ రెడ్డి, రత్నాకర్, జలంధర్ తదితరులు పాల్గొన్నారు.





# ఇళ్ళ ముందు మురికి నీరు వెళ్లేది ఎట్లా.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.. సంగారెడ్డి పట్టణం లోని మున్సిపాలిటీ పరిధిలోని సాయి నగర్ కాలనీలో ఇళ్ళ ముందు మునికినీరు నిలిచిపోయింది. కాలనీలో మురుగు కాలువలు లేకపోవడంతో ఇళ్ళ ముందు నిలిచి దుర్వాసనతో తీవ్ర ఇబ్బంది పడుతున్నామని స్థానికులు తెలిపారు. ఆ మురికి నీటిలో పందులు కుక్కలు బర్లు కూడా సైరవి వారం చేస్తున్నాయని వాటి యొక్క వాసనకు పిల్లల్లో ఉండడం ఇబ్బందిగా మారిందని కాలనీవాసులు తెలిపారు. నీరు నిలబడడం వల్ల పోవడం రావడం కూడా ఇబ్బందిగా మారిందని స్థానికులు తెలిపారు. మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోలేదని ఆరోపించారు. అలాగే అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని సాయి నగర్ కాలనీవాసులు కోరుచున్నారు.

# సర్కార్ కు సవాల్ గా మారిన సమగ్ర కుటుంబ సర్వే?



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.... తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన ఇంటింటా కుటుంబ సమగ్ర సర్వే సర్కార్కు సవాల్గా మారింది. సర్వేలో కొన్ని అంశాలకు సంబంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పేందుకు కొందరు ముందుకు రావడం లేదు. కొన్ని గ్రామాల్లో సర్వే బహిష్కరిస్తున్నారు తమ ఆస్తులు, అప్పులు మీకెందుకు అని ప్రశ్నిస్తున్నారు. మా అప్పులు తీర్చనివాడు మా ఆస్తుల గురించి రాయడం ఏమిటని కొందరు ప్రశ్నిస్తున్నారు. ప్రజలు అడిగే ప్రశ్నలకు ఎమినేటర్లు ఏం చెప్పాలో తోచకపోవడం లేదు. ఆధార్ కార్డు ఫోన్ నెంబర్లకు అన్ని లింకు ఉండంగా మళ్ళీ కుటుంబ సర్వే ఏమిటని కొందరు ప్రశ్నిస్తున్నారు. సర్వే అంటే ఏమిటి సమగ్ర కుటుంబ సర్వే ఏమిటి? ఇది ఎందుకు పనికిస్తుంది మూసీ నదిలో వేయడానికా ప్రజలను మోసం చేయడానికి ప్రజలకు మేలు చేయడానికి కానీ కొన్ని ఊర్లలో ప్రజలు వీటి అంశాలపై మాట్లాడుకుని సర్వే చేయిస్తామని వాళ్ళు తెలుపుతున్నారు. తమ రాజకీయ నేపథ్యం ప్రభుత్వానికి ఎందుకు అంటూ ఎదురు ప్రశ్నలు వేయడం అడిగిన సమాచారం ఇవ్వకపోవడంతో ఎన్నుమరేటర్ లు ఇక్కట్లు పాలవుతున్నారు.

# ప్రజావాణి ప్రజలు వెంటనే పరిష్కరించాలి అదనపు కలెక్టర్ మధు రీ.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం... సంగారెడ్డి జిల్లా కలెక్టర్లు ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ముదురి ఆదేశించారు. సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణికి నిర్వహించారు కార్యక్రమం లో ఆమె మాట్లాడుతూ 39 మంది తమ సమస్యలను విన్నవించినట్లు తెలిపారు. ఆయా ఆయా సమస్యలపై పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. దూరం ఊర్ల నుండి వచ్చినటువంటి కొంతమంది రైతులు మా సమస్యలు ఎన్ని వారాలు ఇచ్చిన సమస్యలు పరిష్కారం కావడం లేదని వారు పతనం కలెక్టర్ గారికి కోరుకున్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించేలా చూస్తామని ఆమె తెలపడంతో వారు సద్దుమణి గారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మజరాని పాల్గొన్నారు.

# ఫుట్ పత్ లను కబ్జా చేసిన చిరు వ్యాపారస్తులు.

**–,మామూళ్ళ మత్తులో మున్సిపల్ అధికారులు. సిబ్బంది**




తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పట్టణంలోని రహదారికి ఇరువైపులా 50 ఫీట్ల రోడ్డును మున్సిపల్ అభివృద్ధి దృష్ట్యా విస్తరించడం జరిగింది. కానీ నేటికీ పట్టణంలో ఏ కోశానా ఇరువైపులా 50 ఫీట్ల రోడ్డు కాదుకదా కనీసం 30 ఫీట్ల రోడ్డు కనపడదు. రోడ్డుకు ఇరువైపులా చిరు వ్యాపారస్తులు పరిమితికి మించి రోడ్డును ఆక్రమించుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్నారు,మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారాలు చేయడం సరైనది కాదు కానీ వీరికి రాజకీయ నాయకుల అండతోనే విచ్చలా విడిగా ఫుట్ పత్ లపై వ్యాపారాలు సాగిస్తున్నారు, ఈ జాతీయ రహదారిలో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడడం ట్రాఫిక్ జామ్ కావడం లాంటి సంఘటనలు మున్సిపల్ అధికారులకు ఎదురైన మామూళ్ళ మత్తులో అధికారులు పట్టించుకోకపోగా చూసి చూడనట్టు వ్యవహరించడం జరుగుతుంది ఇక మంగళవారం రోజున గమనిస్తే అసలు రోడ్డే కనపడదు. ఆ రోజూ పట్టణంలో సంతకావడంతో పరిసర గ్రామ ప్రజలు పట్టణానికి చేరడంతో పెద్ద రద్దీ ఏర్పడి వాహనాదారుల తోపాటు స్కూలుకు వెళ్లే విద్యార్థులకు, వృద్ధులకు సైతం తీవ్ర ఇబ్బందులు కలుగు తున్నాయి. తూప్రాన్ అభివృద్ధి దృష్ట్యా రోడ్డుకు ఇరువైపులా 50 ఫీట్ల రోడ్డు విస్తరించడం జరిగింది అంతేకానీ! కోట్ల రూపాయల విలువ చేసే బిల్డింగులను కూల్చి చిరు వ్యాపారస్తులకు కట్టబెట్టడం ఎంత మట్టుకు సమంజసము కాదని అధికారులే ఆలోచన చేయాలి అంతేకాకుండా ప్రభుత్వ నిధులతో లక్షల రూపాయలు వెచ్చించి ప్రజల యొక్క రాకపోకలకు ఫుట్ పత్ లను చక్కగా ఏర్పాటు చేయడం జరిగింది కానీ ఈ పూటు పత్ అనేది వ్యాపారస్తులకు నిలయంగా మారింది. ఇంత జరిగినా చూస్తూ ఉండిపోవడం మున్సిపల్ అధికారుల వంతయింది... చిరు వ్యాపారస్తులు వ్యాపారం కొనసాగించేలా వారికి మున్సిపల్ అధికారులు ప్రత్యేకమైన వ్యాపార సముదాయాలను కేటాయించి వారికి వ్యాపారం కొనసాగించే విధంగా చర్యలు చేపట్టాలి, తూప్రాన్ పట్టణం నిరంతరం దినదిన అభివృద్ధి చెందుతున్న ప్రాంతం కావడంతో రాబోవు రోజుల్లో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడడం, రోడ్డు ప్రమాదాలు ఏర్పడడం సరైన సమయంలో ఇంటికి చేరుకోలేక ట్రాఫిక్ లో చిక్కుకొని ఇబ్బందులకు గురి కావడం జరుగుతుంది. ఇకనైనా ప్రజా ప్రతినిధులు, ఉన్నత అధికారులు దీనిపైన దృష్టి పెట్టి ప్రత్యేక చిన్న మార్కెట్లను ఏర్పాటు చేసి చిరు వ్యాపారస్తులకు చేయూతనందించాలి. తాము మున్సిపల్ సిబ్బంది అధికారులు పంపించారంటూ తమ దగ్గర నేలనేలా తై బజార్ పేరిట డబ్బులు తీసుకుంటున్నారని వాటికి మున్సిపల్ నుంచి ఎలాంటి రసీదులు ఇవ్వడం లేదని చిరు వ్యాపారస్తులు మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు,

# కలెక్టర్ కార్యాలయంలో మూలాన అబ్దుల్ కలాం జయంతి వేడుకలు.




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దేశ తొలి విద్యాశాఖ మంత్రి మూలాన అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డిఆర్ఓ పద్మజరాణి మాట్లాడుతూ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ విద్యారంగానికి ఎంతో సేవ చేశారని తెలిపారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు తీసుకెళ్దామని ఆమె పేర్కొన్నారు. స్వతంత్ర సమరయోధుడు భారతరత్న మూలాన అబ్దుల్ కలాం ఆజాద్ దేశంలో విద్యారంగా అభివృద్ధికి పునాదులు వేసి విద్యారంగాన్ని వేగవంతం అభివృద్ధి చేశారని ఆమె తెలిపారు ఐఐటీలు ఏర్పాట్లు విశ్వవిద్యాలయ గ్రౌండ్స్ కమీషన్స్ ఏర్పాట్లు ప్రముఖ పాత్ర నిర్వహించి విద్యారంగాన్ని అభివృద్ధి కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిది నవీన్ : పని నిమిత్తం తూప్రాన్ కి వెళ్లి తిరిగి సొంత గ్రామానికి టీవీఎస్ ఎక్సెల్ వాహనం పైన వెళ్తున్న వ్యక్తిని కార్ డీ కొనడంతో వ్యక్తి అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయిన ఘటన సోమవారం ఉదయం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం తతాపాపన్ పల్లి గ్రామానికి చెందిన కర్రే మల్లేష్ యాదవ్ (50) పని నిమిత్తం తూప్రాన్ కి వెళ్లి పని ముగించుకుని ఇంటికి తిరిగి వెళ్తుండగా శివసాయి ఫంక్షన్ హాల్ సమీపంలో వెనకనుండి వచ్చిన అబోతుపల్లి గ్రామానికి చెందిన ప్రశాంత్ అనే వ్యక్తి కారు బలంగా వెనుక నుండి డీ కొనడండ%శీ%తో తీవ్ర రక్త గాయాలు అయి అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయాడు.సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి విచారణ చేపట్టారు..

# ఈ రోజు కరెంట్ కూ అంతరాయం.



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ సబ్ స్టేషన్ ఫీడర్ నిర్వహణ పని మరియు 11 కేవీ సాయిబాబా ఆలయ ఫీడర్పై వెలువడే చెట్ల కత్తిరింపు కారణంగా 12.11.2024న 11:00 గంటల నుండి 16:30 గంటల వరకు విద్యుత్ ఆపివేయబడిందని ., 33/11 కేవీ నాగారం సబ్ స్టేషన్ నుండి సరఫరా ప్రభావిత ప్రాంతాలు:– సాయిబాబా కాలనీ, ఈస్ట్ గాంధీ నగర్, ప్రశాంత్ నగర్, సాయి ధరణి కాలనీ, రాజ్ సుఖ్ నగర్, సాయి మహిమ కాలనీ, నేతాజీ నగర్, హనుమకొండ కాలనీ, తూర్పు హనుమాన్ నగర్ మరియు గౌరీ ఎన్క్లేవ్ లలో కరెంట్ నిలుపుదల ఉంటుంది అని సంబంధిత అధికారులు తెలిపారు.

# గుమ్మడిదలలో చోరీ చేసిన నిందితుడిని పట్టుకున్న పోలీసులు






గుమ్మడిదల, వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి గుమ్మడిదల మండల కేంద్రానికి చెందిన చోరీ కేసులు గుమ్మడిదల పోలీసులు చేదించారు. సీఐ సుధీర్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 3న గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పగలగొట్టి బీరువాలోని బంగారు నగలు దోచుకెళ్లారు. సీసీటీవీ ఆధారంగా హమీద్ సయ్యద్ (42)గా పోలీసులు గుర్తించారు. నిందితుడుపై ఇప్పటికే 200 దొంగతనాల కేసులు ఉన్నాయి. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# మూఢనమ్మకాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన : ఎస్సై సుభాష్ గౌడ్

**– ప్రదర్శనలతోనే ప్రజల్లో మార్పు :ఎస్సై సుభాష్ గౌడ్..**




మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మూఢనమ్మకాలను వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మనోహరాబాద్ ఎస్సై సుభాష్ గౌడ్ తెలిపారు మనోహరాబాద్ మండలం కాళ్లకల్ గ్రామ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మూఢనమ్మకాలపై అవగాహన ప్రదర్శనలలో పాల్గొని ప్రసంగించారు సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ ఆధ్వర్యంలో ప్రదర్శన జరిగింది. తూప్రాన్ సిఐ రంగాకృష్ణ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వ్యక్తిత్వ వికాసం–సైన్సు– మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎస్సై సుభాష్ గౌడ్, ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. బాల్యవివాహాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి ఆహార నిశలు కష్టపడి చదవాలని కోరారు .ఉప్పులేటి నరేష్ మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాయులు నర్సింగం, కానిస్టేబుల్ పోలీస్ సిబ్బంది అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ లో ఫుట్ పాత్ లు మాయం

**– కబ్జాలు చేసిన వ్యాపారులు మొద్దు నిద్ర లో అధికారులు**



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతి నిది నవీన్ : పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వసతులు కల్పన ప్రజలకు ఉపయోగపడాలి కాని తూప్రాన్ మున్సిపల్ పట్టణంలో ఎవరికీ వారే ఏమునా తిరే అన్న చందంగా తయారు అయిందిపాలన మున్సిపల్ లోని ప్రధాన రహదారి నీ గత ప్రభుత్వం లో ప్రధాన రహదారికి ఇరువైపులా 50 ఫీట్ల రోడ్డును మున్సిపల్ అభివృద్ధి దృష్ట్యా విస్తరించడం జరిగింది. కానీ అచరణలో మాత్రం ఇరువైపులా రోడ్డును కబ్జా చేస్తూ ఫుట్ పాత్ లను ఆక్రమించుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్నారు, ఫుట్ పాత్ వ్యాపారుల నుండి షాపుల యజమానులు,మున్సిపల్ సిబ్బంది మామూళ్లు వసూలు చేసుకుంటూ ప్రభుత్వ అదాయానికి గండి కొడుతున్నా ఒక్క అధికారి కాని,పాలకులు కాని పట్టించుకున్న పాపాన పోవట్లేదు.ప్రజలు పనుల నిమిత్తం పట్టణంలో కాలినడకన వెళ్లే దారి లేక ఇబ్బందులు గురవుతున్నారు.కొందరు వ్యాపారులు షాప్ ల ముందు యాదేచ్ఛగా రోడ్డు స్థలం లో ఏకంగా నిర్మాణాలు చేపట్టినా పట్టించుకున్న నాథుడు లేదు.అసలు పాలకులు అధికారులు నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు.కనీసం నిబంధనలు పాటించకపోతే పదవులు ఎందుకు అధికారాలు ఎందుకు అని ప్రజలు విమర్శలు ఎక్కు పెడుతున్నారు. రాజకీయ నాయకుల అండతోనే విచ్చలా విడిగా ఫుట్ పత్ లపై వ్యాపారాలు సాగిస్తున్నారు. వారంతపు సంత సమయంలో పట్టణంలో పరిసర గ్రామ ప్రజలు రావడం వల్ల రద్దీ ఏర్పడి వాహనాదారుల తో పాటు స్కూలుకు వెళ్లే విద్యార్థులకు, వృద్ధులకు సైతం తీవ్ర ఇబ్బందులు కలుగు తున్నాయి.ఇంత జరుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని చెప్పే పోలీస్ శాఖ అధికారులు కూడల్ల వద్ద చలాన్ లు వేసి చేతులు దూలుపుకుంటున్నారు.పట్టణంలో ప్రధాన రహదారి కబ్జా వల్ల రోడ్ల పై విచ్చలవిడిగా పార్కింగ్ లు చేయడం ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు.ఇలాంటి వారి పట్ల ద్రుష్టి సరించాలని ప్రజలు కోరుతున్నారు. మున్సిపల్ కమిషనర్ మారడం తో అయినా మార్పు వస్తుందా లేదా చూడాలి.ఏది ఏమైనా మున్సిపల్ శాఖ అధికారులు,పోలీస్ శాఖ అధికారులు సమన్వయం తో ఫుట్ పాత్ లు,రహదారి కబ్జాలను తొలగింప చేసి ట్రాఫిక్ తిప్పలు తప్పేలా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# కర్బుజ కాయ మీద మహాశివుని చిత్రం వేసిన రామకోటి రామరాజు

**– ఎన్నో భగవంతుని చిత్రాలను చిత్రించిన ఘనత రామకోటిదే**

**– భగవంతుని సేవకు మించిన భాగ్యం మరొకటిలేదు**



గజ్వేల్,వాస్తవ తెలంగాణ న్యూస్: కార్తీక సోమవారం సందర్భంగా మహా శివుని చిత్రాన్ని కర్బుజ కాయను ఉపయోగించి అత్య అద్భుతంగా మహా శివుని రూపాన్ని చిత్రించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి తన భక్తిని చాటుకున్నాడు శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 30 సంవత్సరాలనుండి భగవంతుని చిత్రాలు ఇన్నో భక్తితో చిత్రించానన్నాడు. కార్తీక మాసం మించిన మాసం మరొకటిలేదన్నారు. కోటి పుణ్యాలఫలితం కార్తీక మాసం అని అందరు దీపారాధన చేయాలని కోరారు. శివ కేశవులకు సమానమైన మాసం కార్తీక మాసం అన్నారు.

# గుమ్మడిదలలో చోరీ చేసిన నిందితుడిని పట్టుకున్న పోలీసులు

- **150 సీసీ టీవీ కెమెరాల ఆధారంగా చోరీ చేసిన వ్యక్తి గుర్తింపు**
- **చాకచక్యంగా ఛేదించిన ఎస్సై మహేశ్వర్ రెడ్డి తో పాటు సిబ్బందిని సీఐ సుధీర్ కుమార్ అభినందించారు**

జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: రాష్ట్రంలోని పలు జిల్లాల్లో 121 కి పైగా చోరీలకు పాల్పడిన ఓ వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జిన్నారం సీఐ సుధీర్ కుమార్ తెలిపారు. సోమవారం ఇందుకు సంబంధించిన వివరాలను జిన్నారంలోని సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ సుధీర్ కుమార్ వెల్లడించారు. ఆయన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. వరంగల్ కు చెందిన హమీద్ సయ్యద్ అనే వ్యక్తి హైదరాబాద్ లోని చార్మినార్ లో నివాసం ఉంటున్నాడు. గడచిన 15 ఏళ్లుగా హమీద్ సయ్యద్ అనే వ్యక్తి తాళం వేసి ఉన్న ఇళ్లల్లో చోరీలు చేయడం అలవాటు చేసుకున్నాడు. చోరీ చేసిన ఇంటిలోనే తాను వేసుకున్న బట్టలను వదిలేసి, మరో జత బట్టలు వేసుకొని బయటకు వెళ్లి పోలీసులను తప్పుతోవ పట్టిస్తూ చోరీలు చేసేవాడు. తాజాగా గుమ్మడిదల గ్రామానికి చెందిన చిమ్మల రవీందర్ అనే వ్యక్తి ఇంట్లో ఈనెల మూడవ తేదీన చోరీకి పాల్పడ్డారు. 30 తులాల బంగారం, వెండి వస్తువులు అపహరణకు గురయ్యాయని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై గుమ్మడిదల ఎస్సై మహేశ్వర్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. మండల వ్యాప్తంగా 150 సీసీ టీవీ కెమెరాల ఆధారంగా చోరీ చేసిన వ్యక్తి హమీద్ సయ్యద్ అని గుర్తించారు. ప్రత్యేక టీం గా ఏర్పడి హమీద్ సయ్యద్ ను




పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వ్యక్తి నుంచి పోలీసులు పది తులాల బంగారం, రెండు సెల్ ఫోన్లు, ఒక బైక్ ను స్వాధీనం చేసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాద్ కమిషనరేట్, సైబరాబాద్ కమిషనరేట్, ఆదిలాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, వరంగల్, సిద్దిపేట, మెదక్, కరీంనగర్ జిల్లాల్లో హమీద్ సయ్యద్ పై 121కి పైగా కేసులు నమోదు అయినట్లు సీఐ సుధీర్ కుమార్ వివరించారు. చోరీ కేసును సమర్ధవంతంగా చాకచక్యంగా ఛేదించిన ఎస్సై మహేశ్వర్ రెడ్డి తో పాటు సిబ్బందిని సీఐ సుధీర్ కుమార్ అభినందించారు.

# తెలంగాణ రైతులకు బిగ్ న్యూస్

తెలంగాణ రైతులు రేవంత్ రెడ్డి సర్కారు మరో బిగ్ న్యూస్ వినిపించింది. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడాది కావొస్తున్న నేపథ్యంలో.. ఈ నెల 14 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రజా విజయోత్సవాలు నిర్వహించేందుకు ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. 25 రోజుల పాటు నిర్వహించే ఈ విజయోత్సవాలల్లో.. ప్రభుత్వం ఏడాది కాలంలో ఏం ఏం చేసింది.. భవిష్యత్తులో ఏం ఏం చేయనుందన్నది ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఈ క్రమంలోనే.. రేవంత్ రెడ్డి సర్కారుపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకు ధీటుగా సమాధానం చెప్పేందుకు ఈ ప్రజా విజయోత్సవాలను ఓ వేదికగా చేసుకోనుంది. ఈ నేపథ్యంలోనే.. ఎన్నికల్లో ఇచ్చిన మరో మహత్తరమైన హామీని పూర్తి చేసి.. ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు ప్రయత్నిస్తోంది సర్కార్. అయితే.. ఇప్పటికే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే రైతు రుణమాఫీని నెరవేర్చామని చెప్తున్న రేవంత్ రెడ్డి సర్కార్.. త్వరలోనే మరో శుభవార్త వినిపించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే.. 18 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని ప్రభుత్వం చెప్తున్నప్పటికీ.. త్వరలోనే మరో 13 వేల కోట్లు విడుదల చేయనున్నట్టు చెప్తోంది. అయితే.. ఇంత చేసినా రైతులు మాత్రం ప్రభుత్వంపై ఇంకా నిరాశతోనే ఉండటం గమనార్హం. దానికి కారణం.. రైతులంతా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రైతు భరోసా పథకాన్ని అమలు చేయకపోవటమే. దీంతో.. ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తున్నా ఇప్పటికీ రైతులకు నగదు సాయం ఇవ్వటం లేదంటూ అటు అన్నదాతల్లో నిరాశ నెలకొనగా.. ఇటు ప్రతిపక్షాలు కూడా సమయం దొరికినప్పుడల్లా ఎండగడుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో.. రైతు భరోసాను వీలైనంత తొందరగా అమలు చేసి.. అటు రైతుల్లో ప్రభుత్వం మీద ఉన్న నిరాశను తీసేయటమే కాకుండా.. ప్రతిపక్షాలకు విమర్శలకు చెక్ పెట్టాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఏడాది పాలన పూర్తవుతున్న వేళ ఎలాగైనా రైతు భరోసా హామీని నెరవేర్చాలని భావిస్తోంది. దీనికి సంబంధించి ఇప్పటికే కసరత్తు కూడా ప్రారంభించగా.. నిధుల సర్దుబాటుకు ఆర్థిక శాఖను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించినట్టు సమాచారం. ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఒక ఎకరా నుంచి మొదలు పెట్టి.. డిసెంబర్ చివరి నాటికి రైతుభరోసాను పూర్తి చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించినట్టు సమాచారం. అయితే.. గత ప్రభుత్వంలో రైతు బంధు పథకంలో అవకతవకలు జరిగినట్టు రేవంత్ రెడ్డి సర్కార్ ఆరోపిస్తున్న నేపథ్యంలో.. రైతు భరోసాను పకడ్బంధీగా అమలు చేయాలని నిర్ణయిచింది. ఇప్పటికే కేబినెట్ సబ్ కమిటీలో రైతు భరోసా మార్గదర్శకాలపై చర్చించారు. కేవలం సాగులో ఉన్న భూములకే రైతు భరోసా ఇవ్వాలని సబ్ కమిటీ నిర్ణయం కూడా తీసుకున్నట్టు సమాచారం. అయితే.. ప్రజాభిప్రాయ సేకరణలో సబ్ కమిటీకి ప్రజల నుంచి రకరకాల విజ్ఞప్తులు రాగా.. వాటన్నింటినీ పరిగణలోకి తీసుకుని తుది నివేదికను ప్రభుత్వానికి సమర్పించి.. తుది మార్గదర్శకాలను వెల్లడించనున్నారు. అయితే.. ఏడు నుంచి ఎనిమిది ఎకరాలు ఉన్న అన్నదాతలకే రైతు భరోసా ఇవ్వాలని నిబంధన పెట్టనున్నట్టు సమాచారం. ప్రభుత్వం ఏడు- ఎనిమిది ఎకరాల ప్రతిపధికన రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తే.. తెలంగాణలో సాగు భూమి 1.39కోట్ల ఎకరాలు ఉండగా.. సుమారు 7వేల కోట్ల నిధులు అవసరమవుతాయని సర్కార్ అంచనా వేస్తోంది.

ప్రతి 10 రోజులకు 1500 కోట్ల నుంచి 2 వేల కోట్ల వరకూ రైతు భరోసా డబ్బును అన్నదాతల అకౌంట్లలో జమ చేసేందుకు కసరత్తు చేస్తున్నట్టు సమాచారం. మొత్తంగా ఈ రైతు భరోసా పథకాన్ని 45 రోజుల్లో పూర్తి చేయాలని.. సుమారు 7 వేల కోట్లు రైతు ఖాతాల్లో జమ చేయాలని రేవంత్ రెడ్డి సర్కార్ భావిస్తున్నట్టు తెలుస్తోంది.

# త్వరలోనే ఉప్పల్- నారపల్లి ఫ్లైఓవర్ పూర్తి

హైదరాబాద్ వాసులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గుడ్ న్యూస్ వినిపించారు. ఏళ్లుగా నిర్మాణ దశలోనే ఉన్న ఉప్పల్- నారపల్లి ఫ్లైఓవర్‌ను త్వరితగతిలో పూర్తి చేసి.. ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకొస్తామని ప్రకటించారు. వచ్చే 2 నెలల్లో రోడ్లు అన్ని బాగు చేస్తామని మంత్రి తెలిపారు. ఎంతో కాలంగా పెండింగ్?లోనే ఉన్నా నారపల్లి ఫ్లై ఓవర్‌కు మోక్షం కల్పిస్తామని.. నిర్మాణ పనులను 18 నెలల్లో పూర్తి చేయనున్నట్టు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందన్న మంత్రి కోమటిరెడ్డి.. రహదారుల మరమ్మతులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం అస్సలు పట్టించుకోలేదని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన 10 నెలల నుంచి రోడ్ల మరమ్మతులు చేపడుతున్నట్టు పేర్కొన్నారు. రోడ్ల మరమ్మతులకు పార్ట్స్ హెూల్ ఫిల్లింగ్.. జెట్ స్పాచ్ మిషన్ అనే కొత్త టెక్నాలజీలను ఉపయోగిస్తున్నామని కోమటిరెడ్డి వెంకట రెడ్డి వివరించారు. 2015 నుంచే ఈ టెక్నాలజీని జీహెచ్ఎంసీలో ఉపయోగిస్తుండగా.. మొదటిసారిగా రోడ్ల మరమ్మతులకు కూడా ఉపయోగిస్తున్నామని పేర్కొన్నారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో వచ్చే రెండేళ్లలో రోడ్లు లేని చోట్ల రోడ్లు వేస్తామని... వచ్చే 2 నెలల్లో రోడ్ల మరమ్మతులు కూడా పూర్తి చేస్తామని.. ఈ మేరకు అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చినట్టు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. 2021లో రంగారెడ్డి జిల్లాలో జాతీయ రహదారి మంజూరు అయితే ఇంత వరకు పనులు ప్రారంభించలేదని.. దానికి ఇటీవలే ఎన్జీటీలో క్లియరెన్స్ వచ్చిందని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. వచ్చే నెల చివరకు హైదరాబాద్- విజయవాడ ఆరు లైన్ల రోడ్ ప్రాజెక్టుకు టెండర్లు పిలువనున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఉప్పల్- నారపల్లి ఫ్లై ఓవర్ ఏడేళ్లయినా ఇప్పటికీ పూర్తి కాలేదని అసహనం వ్యక్తం చేసిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పనులు మొదలుపెట్టేందుకు టార్గెట్ ఇచ్చామన్నారు. 18 నెలల్లో ఫ్లైఓవర్‌ను పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఆదేశాలిచ్చామని మంత్రి స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ సర్కార్.. ఏకంగా 7 లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి కనీసం 7 కిలోమీటర్ల ఫ్లైఓవర్‌ను కూడా పూర్తి చేయలేదని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. మాజీ మంత్రి కేటీఆర్ ఎప్పుడు కూడా.. ఎన్?హెచ్ఏఐ అధికారులు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దగ్గరకు గానీ వెళ్లి రోడ్లు మంజూరు చేయాలని అడగలేదని.. ప్రధానిని మోడీ బోడీ అంటూ విమర్శించేందుకే సరిపోయాడంటూ విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో 12 వేల కిలోమీటర్ల మేర డబుల్ రోడ్లు వేస్తామని కోమటిరెడ్డి ప్రకటించారు. ఇదే క్రమంలో.. వికారాబాద్ కలెక్టర్?పై జరిగిన దాడిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి స్పందించారు. కలెక్టర్ మీద దాడి చాలా బాధాకరమన్నారు.

అధికారుల మీద దాడి సరికాదని మంత్రి కోమటిరెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రజాభిప్రాయ సేకరణలో తమ అభిప్రాయాలు చెప్పాలి కానీ.. ఇలా దాడి చేయడం ఏంటని కోమటిరెడ్డి వెంకట రెడ్డి ప్రశ్నించారు.

# మానవత్వం చాటుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్

నిత్యం రాజకీయ కార్యక్రమాలతో బిజీ బిజీగా ఉంటూ, ప్రత్యర్థులపై ఘాటు విమర్శలతో విరుచుకుపడే కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్.. తన మానవత్వాన్ని చాటుకున్నారు. సమయానికి దేవుడిలా వెళ్లి.. ఓ యువతి ప్రాణాన్ని కాపాడారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం సింగాపురం సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఓ యువతి లారీ కిందికి దూసుకెళ్లి.. ప్రమాదకర పరిస్థితిలో ఇరుక్కుపోయింది. లారీ టైరు కింద ఆమె జుట్టు ఇరుక్కుపోవటంతో.. బయటకు రాలేని క్లిష్టపరిస్థితి నెలకొంది. లారీని ముందుకో వెనక్కో కొంచెం జరిపినా ఆమె ప్రాణానికే ప్రమాదం వాటిల్లే ప్రమాదం. అదే సమయంలో.. అటుగా వెళ్తున్న బండి సంజయ్ కుమార్.. ఆ ప్రమాదాన్ని గమనించి.. సమయస్ఫూర్తితో ఆలోచించి.. ఆ యువతిని కాపాడారు. మానకొండూర్ మండలం ఖెల్లడ గ్రామానికి చెందిన దివ్యశ్రీ అనే యువతి.. బైక్ మీద వెళ్తుండగా ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో.. ప్రమాదవశాత్తు లారీ కింద ఇరుక్కుపోయింది. అయితే.. ఆమె జుట్టు లారీ చక్రాల కింద ఇరుక్కుపోవటంతో.. బయటికి రాలేని పరిస్థితి ఏర్పడింది. అప్పటికే తీవ్రంగా గాయపడిన ఆ యువతి.. ఓవైపు గాయాల నొప్పితో విలవిలలాడుతుండగా.. బయటకు రాలేక, ఏమవుతుందోనన్న ఆందోళనతో మరింత ఇబ్బంది పడింది. అదే సమయంలో ములుగు పర్యటనకు వెళ్తున్న బండి సంజయ్ కుమార్.. ఈ ప్రమాదాన్ని గమనించి తన కాన్వాయ్‌ను పక్కకు ఆపారు. సమయస్ఫూర్తితో ఆలోచించి.. అటువైపు వెళుతున్న లారీలను ఆపి జాకీలు, కత్తెరలు తెప్పించి దగ్గరుండి సహాయక చర్యలు చేపట్టారు. బండి సంజయ్‌ను చూసి.. స్థానికులు కూడా ఈ సహాయక చర్యల్లో పాల్గొన్నారు. యువతి జుట్టు కత్తిరించి.. లారీ కింద నుంచి బయటకు తీశారు. బయటకు తీసేంత వరకు అక్కడే ఉండి ఆ యువతికి బండి సంజయ్ ధైర్యం చెప్తూనే ఉన్నారు. బయటకు తీసిన తర్వాత ఆమెకు నీళ్లు తాగించి.. అదే మార్గంలో వెళ్తున్న ఓ కారును స్వయంగా ఆయనే ఆపి.. అందులో బాధితురాలిని ఎక్కించి.. కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఆ కారు డ్రైవర్‌కు అన్ని విషయాలు వివరించి.. జాగ్రత్తగా తీసుకెళ్లి.. ఆస్పత్రిలో చేర్పించి తనకు సమాచారం అందించాలని తెలిపారు. అంతేకాకుండా.. ఆ యువతి చికిత్సకు అయ్యే ఖర్చు మొత్తాన్ని తానే భరిస్తానని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. సకాలంలో స్పందించి యువతి ప్రాణాలను కాపాడిన కేంద్ర మంత్రి బండి సంజయ్ సమయస్ఫూర్తిని పలువురు ప్రశంసిస్తున్నారు. క్లిష్ట పరిస్థితుల్లో దేవుడిలా వచ్చి ఆ అమ్మాయికి ప్రాణ దానం చేశారని కొనియాడుతున్నారు. కాగా.. ఇందుకు సంబంధించిన వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ వీడియోలు చూసిన నెటిజన్లు.. ఆ మహిళ లేచిన ఘడియ బాగుందని.. లేకపోతే కొంచెం మిస్సయినా ఆ లారీ చక్రం కింద జుట్టు కాకుండా తల పడేదని.. అప్పుడు పరిస్థితి ఊహించుకోవటానికే దారుణంగా ఉండేదని కామెంట్లు చేస్తున్నారు.

# మానవత్వం చాటుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్

నిత్యం రాజకీయ కార్యక్రమాలతో బిజీ బిజీగా ఉంటూ, ప్రత్యర్థులపై ఘాటు విమర్శలతో విరుచుకుపడే కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్.. తన మానవత్వాన్ని చాటుకున్నారు. సమయానికి దేవుడిలా వెళ్లి.. ఓ యువతి ప్రాణాన్ని కాపాడారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం సింగాపురం సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఓ యువతి లారీ కిందికి దూసుకెళ్లి.. ప్రమాదకర పరిస్థితిలో ఇరుక్కుపోయింది. లారీ టైరు కింద ఆమె జుట్టు ఇరుక్కుపోవటంతో.. బయటకు రాలేని క్లిష్టపరిస్థితి నెలకొంది. లారీని ముందుకో వెనక్కో కొంచెం జరిపినా ఆమె ప్రాణానికే ప్రమాదం వాటిల్లే ప్రమాదం. అదే సమయంలో.. అటుగా వెళ్తున్న బండి సంజయ్ కుమార్.. ఆ ప్రమాదాన్ని గమనించి.. సమయస్ఫూర్తితో ఆలోచించి.. ఆ యువతిని కాపాడారు. మానకొండూర్ మండలం ఖెల్లడ గ్రామానికి చెందిన దివ్యశ్రీ అనే యువతి.. బైక్ మీద వెళ్తుండగా ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో.. ప్రమాదవశాత్తు లారీ కింద ఇరుక్కుపోయింది. అయితే.. ఆమె జుట్టు లారీ చక్రాల కింద ఇరుక్కుపోవటంతో.. బయటికి రాలేని పరిస్థితి ఏర్పడింది. అప్పటికే తీవ్రంగా గాయపడిన ఆ యువతి.. ఓవైపు గాయాల నొప్పితో విలవిలలాడుతుండగా.. బయటకు రాలేక, ఏమవుతుందోనన్న ఆందోళనతో మరింత ఇబ్బంది పడింది. అదే సమయంలో ములుగు పర్యటనకు వెళ్తున్న బండి సంజయ్ కుమార్.. ఈ ప్రమాదాన్ని గమనించి తన కాన్వాయ్‌ను పక్కకు ఆపారు. సమయస్ఫూర్తితో ఆలోచించి.. అటువైపు వెళ్తున్న లారీలను ఆపి జాకీలు, కత్తెరలు తెప్పించి దగ్గరుండి సహాయక చర్యలు చేపట్టారు. బండి సంజయ్‌ను చూసి.. స్థానికులు కూడా ఈ సహాయక చర్యల్లో పాల్గొన్నారు. యువతి జుట్టు కత్తిరించి.. లారీ కింద నుంచి బయటకు తీశారు. బయటకు తీసేంత వరకు అక్కడే ఉండి ఆ యువతికి బండి సంజయ్ ధైర్యం చెప్తూనే ఉన్నారు. బయటకు తీసిన తర్వాత ఆమెకు నీళ్లు తాగించి.. అదే మార్గంలో వెళ్తున్న ఓ కారును స్వయంగా ఆయనే ఆపి.. అందులో బాధితురాలిని ఎక్కించి.. కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఆ కారు డ్రైవర్‌కు అన్ని విషయాలు వివరించి.. జాగ్రత్తగా తీసుకెళ్లి.. ఆస్పత్రిలో చేర్పించి తనకు సమాచారం అందించాలని తెలిపారు. అంతేకాకుండా.. ఆ యువతి చికిత్సకు అయ్యే ఖర్చు మొత్తాన్ని తానే భరిస్తానని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. సకాలంలో స్పందించి యువతి ప్రాణాలను కాపాడిన కేంద్ర మంత్రి బండి సంజయ్ సమయస్ఫూర్తిని పలువురు ప్రశంసిస్తున్నారు. క్లిష్ట పరిస్థితుల్లో దేవుడిలా వచ్చి ఆ అమ్మాయికి ప్రాణ దానం చేశారని కొనియాడుతున్నారు. కాగా.. ఇందుకు సంబంధించిన వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ వీడియోలు చూసిన నెటిజన్లు.. ఆ మహిళ లేచిన ఘడియ బాగుందని.. లేకపోతే కొంచెం మిస్సయినా ఆ లారీ చక్రం కింద జుట్టు కాకుండా తల పడేదని.. అప్పుడు పరిస్థితి ఊహించుకోవటానికే దారుణంగా ఉండేదని కామెంట్లు చేస్తున్నారు.

## రైతులను ఇబ్బందులకు గురిచేస్తే ఊరుకునేది లేదు

తెలంగాణ వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ప్రారంభమైన సంగతి తెలిసిందే. రైతులకు ఇబ్బంది తలెత్తకుండా అన్ని జిల్లాల్లో కొనుగోళ్లు చేపట్టాలని ఇది వరకే సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని సూచించారు. కొనుగోళ్లు జరుగుతున్న తీరును పరిశీలించి, ఏవైనా సమస్యలుంటే అక్కడికక్కడే పరిష్కరించాలన్నారు. అయితే అక్కడక్కడ ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. తేమశాతం, తూకం విషయంలో కొందరు వ్యాపారులు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిసింది. ఈ ఘటనలపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బందిపెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. అటువంటి వ్యాపారులపై అవసరమైతే ఎసెన్షియల్ సర్వీసెస్ మెయింటెనెన్స్ యాక్ట్ కింద కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో అక్కడక్కడ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న సంఘటనలు సీఎం దృష్టికి రావటంతో వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడారు. రైతులు పండించిన పంట ఉత్పత్తుల కొనుగోళ్లలో మోసాలకు పాల్పడటం, రైతులను గందరగోళానికి గురి చేయటం, రైతులను వేధించటం లాంటి ఘటనలపై కఠినంగా వ్యవహరించాలని అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్రమంతటా ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరిగేలా అన్ని జిల్లాల కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా ఇబ్బందులుంటే వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరించాలని సూచించారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా దొడ్డు రకం వడ్లు 23,58,344 ఎకరాల్లో రైతులు సాగు చేయగా.. 36,80,425 ఎకరాల్లో సన్నాలు సాగు చేశారు. దొడ్డు రకం వరి ధాన్యం 42.37 లక్షల టన్నులు, సన్న వరి ధాన్యం 48.91 లక్షల టన్నులు కొనుగోలు కేంద్రాలకు వస్తాయని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రభుత్వ హామీ మేరకు సన్న వరి ధాన్యం అమ్మిన రైతులు బోనస్ రూ.500 కోసం ఎదురు చూస్తున్నారు. రైతులకు ఊరటనిచ్చేలా ఆ డబ్బులు రైతులకు చెల్లించేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ప్రతి క్వింటాకు రూ.500 చొప్పున రూ.2,445 కోట్ల బోనస్ డబ్బులు రైతులకు చెల్లించేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు వ్యవసాయశాఖ అధికారులు నిర్ణయం తీసుకున్నారు.

## నగలు కనిపించటం లేదని పోలీసులకు ఫోన్

. హైదరాబాద్ మలక్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ఇంట్లో నగలు మాయమైన ఘటన కలకలం రేపింది. బీరువాలోని నగలు కనిపించటం లేదని పోలీసులకు సమాచారం అందగా..అక్కడకు చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. ఇంటి పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అయితే ఇంటి వరండా ఆవరణలో ఉన్న చెత్తబుట్టలో బంగారు నగలు కనిపించాయి. దీంతో ఇంటి యజమాని ఊపిరి పీల్చుకోగా.. అక్కడెవరు పెట్టారనేది ప్రశ్నగా మిగిలింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మూసారాంబాగ్ డివిజన్ ఇందిరానగర్ ప్రాంతంలో ఓ కుటుంబం చాలా ఏళ్లుగా అద్దెకు ఉంటోంది. కుటుంబ పెద్ద ఉద్యోగ రీత్యా దుబాయ్‌లో ఉంటున్నాడు. అయితే ఇంట్లో అతడి భార్య, రెండున్నరేళ్ల పాపతో పాటుగా అత్త, బావమరిది ఉంటున్నారు. ఆదివారం (నవంబర్ 10) ఉదయం ఇంట్లోని బీరువా ఓపెన్ చూసి చూడగా.. బంగారు నగలు కనిపించలేదు. దీంతో డయల్ 100కు కాల్ చేశారు. తమ ఇంట్లోని ఆరు తులాల బంగారు నగలు కనిపించటం లేదని ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు ఆ ఇంటికి చేరుకున్నారు. మలక్‌పేట ఏసీపీ ఆధ్వర్యంలో ఇద్దరు ఎస్ఐలు ఇంట్లో వెతికారు. కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇంటి వరండాలో ఉన్న చెత్తబుట్టను పరిశీలించారు. అందులో ఆ నగలు కనిపించాయి. దీంతో ఇంటి యజమాని ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఆ నగలు అక్కడకు ఎలా వచ్చాయనేది ప్రశ్నగా మారింది. ఎవరైనా కావాలనే అందులో వేశారా..? లేక చూసుకోకుండా చెత్తబుట్టలో వేశారనేది అనుమానాలకు తావిస్తోంది. ఈ ఘటనపై ఎటువంటి లిఖితపూర్వక ఫిర్యాదు అందలేదని పోలీసులు వెల్లడించారు. గతేడాది శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులోనూ చెత్తబుట్టలో బంగారం ప్రత్యక్షమైంది. రూ.56 లక్షల విలువైన బంగారం చెత్తబుట్టలో కనిపించింది. దుబాయ్ నుంచి వచ్చిన ఓ ప్రయాణికుడి నుంచి 933 గ్రాముల బంగారాన్ని కస్టమ్స్ అధికారులు సీజ్ చేశారు. చెత్తబుట్టలో బంగారాన్ని దాచి అక్రమంగా ఎయిర్‌పోర్టు దాటించే ప్రయత్నం చేయగా.. అతడిని కస్టమ్స్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.

## ప్రపంచానికి అన్నం పెట్టేలా తెలంగాణ

వరి సాగులో దేశంలోనే అగ్రగామిగా ఉన్న తెలంగాణ.. ప్రపంచానికి అన్నం పెట్టే స్థాయికి ఎదిగింది. బంగ్లాదేశ్, ఫిలిప్పీన్స్ దేశాలకు బియ్యం ఎగుమతి చేయనుంది. ఈ మేరకు తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. దేశాలకు ధాన్యాన్ని ఎగుమతి చేసేందుకు సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. రైతులు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. తెలంగాణలో సాగు చేసే సోనామసూరి, హెచ్ఎంటీ, సాంబమసూరి, జేజీఎల్, ఎంటీయూ- 1010, ఐఆర్- 64 వెరైటీలకు విదేశాల్లో మంచి డిమాండ్ ఉందన్నారు. ఈ బియ్యానికి బంగ్లాదేశ్, ఫిలిప్పీన్స్ దేశాలే కాకుండా అమెరికా, యూఏఈ, ఉత్తర కొరియా దేశాల్లో డిమాండ్ ఉందన్నారు. ఆదివారం ఓ మీడియా ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన ఉత్తమ్.. తెలంగాణలో రికార్డు స్థాయిలో పంట దిగుబడి వచ్చిందన్నారు. ఈసారి 7,700 కొనుగోలు కేంద్రాలు తెరుస్తున్నామని చెప్పారు. అందుకు కావాల్సినన్ని నిధులు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. గత యాసంగి పంట కొనుగోళ్ల సమయంలో చాలా వేగంగా మూడు నాలుగు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో ధాన్యం కొనుగోళ్ల డబ్బులు జమ చేశామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చాలా సమయం పట్టేదని.. అప్పుడా పరిస్థితి లేదని అన్నారు. పొరుగు రాష్ట్రంలో మిల్లర్లకు ధాన్యమిస్తే 100 శాతం బ్యాంకు గ్యారంటీ ఇస్తున్నారని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వాకం వల్ల తెలంగాణలో మాత్రం అది జరగలేదన్నారు.

# నష్టాల్లో ట్రేడ్ అవుతున్న దేశీయ సూచీలు..




గత వారం నష్టాలతో ముగిసిన సూచీలు ఈ వారాన్ని కూడా అదే ధోరణిలో ప్రారంభించాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ జీవన కాల కనిష్టానికి పడిపోవడం, విదేశీ మదుపర్లు చైనా వైపు నిధులు మళ్లిస్తుండడం వంటి కారణాలతో దేశీయ సూచీలకు నష్టాలు తప్పడం లేదు. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాలు, ఈ వారంలో వెల్లడి కానున్న ద్రవ్యోల్బణ గణాంకాలు కారణంగా మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం స్వల్ప నష్టాలతో ప్రారంభమైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత కిందకు దిగజారి ప్రస్తుతం కోలుకుంటోంది. నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే నష్టాల్లో కదలాడుతోంది. శుక్రవారం ముగింపు (79, 486)తో పోల్చుకుంటే దాదాపు 180 పాయింట్ల నష్టంతో 79, 298 వద్ద సోమవారం ఉదయం మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింతగా నష్టాల్లోకి జారుకుంది. ఒక దశలో ఏకంగా 480 పాయింట్లు కోల్పోయి 79, 001 వద్ద కనిష్టానికి చేరింది. ప్రస్తుతం ఉదయం 10:20 గంటల సమయంలో సెన్సెక్స్ 105 పాయింట్ల నష్టంతో 79, 451 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడుతోంది. ఒక దశలో 140 పాయింట్లకు పైగా పడిపోయింది. ప్రస్తుతం 9 పాయింట్ల స్వల్ప నష్టంతో 24, 138 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్‌లో పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఎమ్ఆర్ఎఫ్, బయోకాన్, ఇన్ఫోఎడ్జ్ షేర్లు లాభాలు అందుకుంటున్నాయి. ఆర్తి ఇండస్ట్రీస్, ఏషియన్ పెయింట్స్, కమిన్స్, దీపక్ నైట్రేట్ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. మిడ్ క్యాప్ ఇండెక్స్ ప్రస్తుతం 419 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. బ్యాంక్ నిఫ్టీ 4 పాయింట్ల స్వల్ప నష్టంలో ఉంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 84.38గా ఉంది.



# ఆర్థికం.. మందగమనం

## పడిపోతున్న పట్టణ వినిమయం

భారత ఆర్థిక వ్యవస్థలో మందగమనం ఛాయలు కొట్టచ్చినట్లు కనబడుతున్నాయి. ప్రపంచంలోనే అత్యధిక వేగంగా వృద్ధి చెందుతోన్నామని బిజెపి పాలక వర్గాల ప్రచారానికి.. వాస్తవ పరిస్థితులకు పొంతన లేకుండా పోయింది. దేశంలోని పట్టణ ప్రజల్లో వినియమం తగ్గడం, కార్పొరేట్ల ఆదాయాల్లోనూ పతనం చోటు చేసుకుంటుంది. అధిక వడ్డీ రేట్లు, హెచ్చు పన్నులకు తోడు కుటుంబ రుణ భారాలు పెరిగిపోతూ.

. వ్యక్తిగత రుణాలు చెల్లించలేని పరిస్థితులు పెరుగుతున్నాయి. వెరసీ ఈ ప్రభావం కార్పొరేట్ కంపెనీల అమ్మకాలపై పడుతోంది. దీంతో ఇటీవల సెప్టెంబర్ త్రైమాసికంలో అనేక కంపెనీల ఆదాయాలు భారీగా పడిపోయాయి. మరోవైపు దలాల్ స్ట్రీట్ అమ్మకాల ఒత్తిడితో బెంబెలెత్తుతోంది. స్టాక్ మార్కెట్లలో పండుగ వాతావారణం ఆవిరై మదుపర్లు భారీ నష్టాలను ఎదుర్కొంటున్నారు. ఈ పరిణామాలన్నీ మాంద్యానికి సంకేతాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆదాయాలు తగ్గడంతో పట్టణ వినిమయం భారీగా పడిపోతోంది. ముఖ్యంగా అధిక వడ్డీ రేట్లు, హెచ్చు ద్రవ్యోల్బణంతో చిన్న మొత్తాల రుణాలు పొందిన వారు తిరిగి సకాలంలో చెల్లించలేకపోతున్నారు. ఉద్యోగులు, కార్మికుల వేతనాల్లోనూ పెంపుదల అంతంత మాత్రమే ఉంటుంది. సెప్టెంబర్ త్రైమాసికంలో విత్తయేతర కార్పొరేట్ కంపెనీలు తమ సిబ్బంది వేతన వ్యయాలను 0.8 శాతమే పెంచాయి. ఇంతక్రితం జూన్ త్రైమాసికంలో 1.2 శాతం పెంపుదల ఉంది. దీని ప్రభావాలు ఇప్పుడు అన్ని రంగాలపై కనబడుతోందని నెస్లే ఇండియా సిఇఒ సురేష్ నారాయణన్ పేర్కొన్నారు. ప్రీమియం వినియోగం బలంగానే ఉన్నప్పటికీ.. మధ్యస్థ విభాగంలో ఒత్తిడి నెలకొందన్నారు. గడిచిన సెప్టెంబర్ త్రైమాసికంలో తమ అమ్మకాల్లో కేవలం 1.4 శాతం పెరుగుదల మాత్రమే ఉందన్నారు. గత రెండేళ్లలో ఇదే అత్యల్ప వృద్ధి రేటు అన్నారు. పండగ సీజన్‌లో స్పోర్ట్స్ యుటిలిటీ వెహికల్ (ఎస్‌యువి) విభాగంలో అమ్మకాలు పడిపోయి 7 లక్షల కార్లు నిల్వ ఉండిపోయిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మైక్రోఫైనాన్స్ రుణాల జారీలోనూ పతనం పెరిగింది. ఈ పరిణామాలు మధ్యతరగతి ప్రజల్లో ఆదాయాల పతనాన్ని, మందగమనాన్ని స్పష్టం చేస్తున్నాయి.

# స్విగ్గీ, జొమాటో దూకుడు..

## మరిన్ని కొత్త సేవల్లోకి ఫుడ్ ప్లాట్‌ఫామ్స్?




ఫుడ్ డెలివరీ యాప్స్ అయిన స్విగ్గీ, జొమాటో కొత్తతరహా సేవలందించడంపై దృష్టిపెట్టినట్లు తెలుస్తోంది. తొలుత ఫుడ్ డెలివరీ వరకు మాత్రమే పరిమితమైన ఈ రెండు కంపెనీలు.. తర్వాత క్విక్ కామర్స్ రంగంలోకి ఎంట్రీ ఇచ్చాయి. తాజాగా మరిన్ని సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు ఆలోచన చేస్తున్నట్లు 'ఎకనామిక్ టైమ్స్' తన కథనంలో పేర్కొంది. ఇటీవల ఐపీఓకు వచ్చి సబ్‌స్క్రిప్షన్ పూర్తి చేసుకున్న స్విగ్గీ... త్వరలో 'యెల్లో' పేరిట కొత్త సేవలను ప్రారంభించాలనుకుంటోందని తెలిసింది. లాయర్లు, థెరపిస్టులు, ఫిట్‌నెస్ ట్రైనర్లు, ఆస్ట్రాలజర్లు, డైటీషియన్లను ఒకే ప్లాట్‌ఫామ్ పైకి తీసుకొచ్చే ఆలోచన చేస్తోందని తెలిసింది. అయితే దీన్ని వేరే యాప్‌గా సేవలందించాలా? స్విగ్గీ యాప్‌లోనే అంతర్భాగంగా కొనసాగించాలా అన్నదానిపై చర్చోపచర్చలు జరుగుతున్నాయని తెలిసింది. దీంతోపాటు 'ప్రీమియం కస్టమర్ల కోసం 'రేర్' పేరిట ఫార్ములా 1 రేస్, మ్యూజిక్ కాన్సర్ట్, ఆర్ట్ ఎగ్జిబిషన్లకు ప్రవేశం కల్పించాలనుకుంటోందని సంబంధిత వర్గాలు తెలిపాయి. మరోవైపు జొమాటో కూడా వాట్సప్ ద్వారా ఫుడ్ ఆర్డర్ చేసుకొనే సదుపాయం తీసుకురావాలని అనుకుంటోందని తెలిసింది. ఫుడ్ ఆర్డర్ విషయంలో చాట్‌బాట్‌ల స్థానంలో మనుషులను వినియోగించాలన్నది జొమాటో ఆలోచన. దీంతో పాటు తన క్విక్ కామర్స్ వేదిక బ్లింకిట్ ద్వారా అర్బన్ కంపెనీ తరహాలో ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్లు, కార్పెంటర్ సేవలను చేర్చేందుకూ మరో వేదికను సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. ఫుడ్, క్విక్ కామర్స్‌తో పాటు పేటీఎం నుంచి టికెటింగ్ బిజినెస్ కొనుగోలు ద్వారా ఇప్పటికే పలురకాల సేవల్లోకి జొమాటో ఎంట్రీ ఇచ్చింది. తాజాగా జొమాటో ఫుడ్ రెస్క్యూ అనే కొత్త ఫీచర్‌ను తీసుకొచ్చింది. ఎవరైనా వినియోగదారులు క్యాన్సిల్ చేసిన ఆర్డర్లను సమీపంలోని కస్టమర్లు డిస్కౌంట్‌కు కొనుగోలు చేసేందుకు ఈ ఫీచర్ అవకాశం కల్పిస్తుంది. జొమాటో సీఈఓ దీపిందర్ గోయెల్ ఈ విషయాన్ని వెల్లడించారు. దీనివల్ల తక్కువ ధరతోపాటు వాటిని నిమిషాల్లో అందుకోవచ్చని పేర్కొన్నారు. ఫుడ్ వేస్టేజీని తగ్గించడం దీని ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ సేవలను మరింత మెరుగుపరిచే ఉద్దేశంతో తన అభిప్రాయాలను పంచుకున్న వ్యక్తికి దీపిందర్ 'కలిసి పనిచేద్దామంటూ' ఆఫర్ కూడా ఇచ్చారు.

# అత్యధికంగా రిలయన్స్‌కు నష్టం..




గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత దేశీయ స్టాక్ మార్కెట్లలో నష్టంతో టాప్-10 సంస్థల్లో ఆరు సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,55,721.12 కోట్లు హరించుకుపోయింది. గతవారం మార్కెట్ క్యాపిటలైజేషన్ భారీగా నష్టపోయిన సంస్థల్లో రిలయన్స్ నిలిచింది. గత వారం బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 237.8 పాయింట్లు (0.29 శాతం) నష్టంతో ముగిసింది. రిలయన్స్, భారతీ ఎయిర్ టెల్, ఐసీఐసీఐ బ్యాంకు, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) మార్కెట్ క్యాపిటలైజేషన్ భారీగా నష్టపోయాయి. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), హెచ్డీఎఫ్సీ బ్యాంక్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) మార్కెట్ క్యాపిటలైజేషన్ వృద్ధి చెందింది. రిలయన్స్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.74,563.37 కోట్లు నష్టపోయి రూ.17,37,556.68 కోట్ల వద్ద స్థిర పడింది. భారతీ ఎయిర్ టెల్ ఎం-క్యాప్ రూ.26,274.75 కోట్లు కోల్పోయి రూ.8,94,024.60 కోట్ల వద్ద ముగిసింది. ఐసీఐసీఐ బ్యాంకు మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.22,254.79 కోట్లు కోల్పోయి రూ8,88,432.06 కోట్ల వద్ద నిలిచింది. ఐటీసీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.15,449.47 కోట్ల నష్టంతో రూ.5,98,213.49 కోట్లకు చేరుకున్నది. ఎల్ఐసీ ఎం-క్యాప్ రూ.9,930.25 కోట్ల పతనంతో రూ.5,78,579.16 కోట్ల వద్ద ముగిసింది. హిందూస్థాన్ యూనీ లివర్ ఎం-క్యాప్ రూ.7,248.49 కోట్లు పతనమై రూ.5,89,160.01 కోట్ల వద్ద స్థిర పడింది. మరోవైపు టీసీఎస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.57,744.68 కోట్లు పుంజుకుని రూ.14,99,697.28 కోట్లకు పెరిగింది. ఇన్ఫోసిస్ ఎం-క్యాప్ రూ.28,838.95 కోట్లు వృద్ధి చెంది.. రూ.7,60,281.13 కోట్లకు చేరుకున్నది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) ఎం-క్యాప్ రూ.19,812.65 కోట్లు పెరిగి రూ.7,52,568.58 కోట్లకు చేరుకున్నది. హెచ్డీఎఫ్సీ బ్యాంకు ఎం-క్యాప్ రూ.14,678.09 కోట్లు పెరిగి రూ.13,40,754.74 కోట్ల వద్ద నిలిచింది. గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత టాప్-10 సంస్థల్లో రిలయన్స్ మొదటి స్థానంలో నిలిచింది. తర్వాతి స్థానాల్లో టీసీఎస్, హెచ్డీఎఫ్సీ బ్యాంకు, భారతీ ఎయిర్ టెల్, ఐసీఐసీఐ బ్యాంకు, భారతీయ స్టేట్ బ్యాంకు, ఐటీసీ, హిందూస్థాన్ యూనీ లివర్, ఎల్ఐసీ నిలిచాయి.



# మరోసారి తగ్గిన పసిడి-వెండి రేట్లు

దేశవ్యాప్తంగా బంగారం, వెండి ధరలు మరోసారి తగ్గాయి. ఇప్పటికే పసిడి రేట్లు నిదానంగా తగ్గుతుండటంతో కొనుగోలుదారులు నగల దుకాణాల వైపు చూసేందుకు ఆసక్తి చూపుతున్నారు. అయితే బంగారం, వెండి ధరలు సూచనప్రాయంగా తెలుపబడుతున్నవి. వీటిపై జీఎస్టీ, టీసీఎస్, ఇతర పన్నులు, సుంకాలు అదనంగా ఉండవచ్చు. కచ్చితమైన ధరల కోసం స్థానిక నగల దుకాణాల్లో సంప్రదించాల్సి ఉంటుంది. సోమవారంనాటి ధరలు చూస్తే.. తెలుగు రాష్ట్రాలోని హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ సహా వివిధ ప్రాంతాల్లో 22 క్యారెట్ల బంగారం తులం (10 గ్రాములు) ధర రూ.550 తగ్గి రూ.72,200 లకు వచ్చింది. అలాగే 24 క్యారెట్ల బంగారం రూ.600 క్షీణించి రూ. 78,760 లకు తగ్గింది. బెంగళూరు, చెన్నై, ముంబై ప్రాంతాలలోనూ ఇదే స్థాయిలో ధరలు తగ్గాయి. మరోవైపు దేశ రాజధాని ఢిల్లీలోనూ బంగారం ధరలు తగ్గుదలను నమోదు చేశాయి. 22 క్యారెట్ల బంగారం రూ.550 తగ్గి రూ.72,350 వద్దకు, 24 క్యారెట్ల బంగారం రూ.600 తగ్గి రూ.78,910 వద్దకు దిగొచ్చింది. దేశంలో వెండి ధరలు కూడా నేడు తగ్గుముఖం పట్టాయి. హైదరాబాద్‌లో కేజీ వెండిపై రూ.1000 తగ్గి రూ.1,02,000 వద్దకు చేరింది.

# మరింత ఘాటెక్కిన ఉల్లి..?



దేశంలో ఉల్లి ఘాటు మరింత పెరిగింది. నిన్న మొన్నటి వరకు హోల్‌సేల్ మార్కెట్లలో రూ.40-60 పలికిన కిలో ఉల్లి ధర.. ఇప్పుడు ఏకంగా రూ.70-80కి చేరింది. దిగుబడి తగ్గడమే ధరల పెరుగుదలకు కారణంగా తెలుస్తోంది. దేశ రాజధాని ఢిల్లీ, ఆర్థిక రాజధాని ముంబై నగరాల్లో కిలో ఉల్లి ధర రూ.80గా ఉంది. దేశంలోని ఇతర నగరాల్లో కూడా ఉల్లి ధరలు ఇదేవిధంగా కొనసాగుతున్నాయి. ఉల్లితో పాటు ఇతర కూరగాయల ధరలు కూడా ప్రస్తుతం ఆకాశాన్నంటుతున్నాయి. దీంతో సామాన్య ప్రజలు ఇంట్లో వంట వండుకోలేని పరిస్థితి. చాలీచాలని జీతాలకు తోడు పెరుగుతున్న నిత్యావసర ధరలు మరింత భారంగా మారాయని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధరలు పెరగడంతో ఆహారపు అలవాట్లపై ప్రభావం చూపుతున్నాయని చెబుతున్నారు. ఉల్లితోపాటు వెల్లుల్లి ధర కూడా రెట్టింపు కావడంతో కుటుంబ బడ్జెట్‌ను దెబ్బతీస్తున్నదని కొనుగోలుదారులు వాపోతున్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని కూరగాయల ధరలను తగ్గేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఐదు సెషన్లలోనే రూ.20 వేల కోట్ల ఎఫ్‌పీఐల ఉపసంహరణ..!

దేశీయ ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ ఇన్వెస్టర్లు నిరాటంకంగా నిధుల ఉపసంహరణ కొనసాగుతున్నది. గత ఐదు సెషన్లలో సుమారు రూ.20 వేల కోట్ల విలువైన పెట్టుబడులను ఫారిన్ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్లు ఉపసంహరించారు. దేశీయ స్టాక్ విలువలు ఎక్కువగా ఉండటంతోపాటు చైనా షేర్లు ఆకర్షణీయంగా మారడం దీనికి కారణం. అందుబాటులో ఉన్న డేటా ప్రకారం ఈ నెల 4-8 మధ్య ఎఫ్‌పీఐలు రూ.19,994 కోట్ల విలువైన నికర పెట్టుబడులు ఉపసంహరించారు. గత నెలలో 94,017 కోట్ల విలువైన వాటాలను విత్ డ్రా చేశారు. 2020 మార్చిలో ఈక్విటీ మార్కెట్ల నుంచి రూ.61,973 కోట్ల విలువైన వాటాలు ఉపసంహరించారు. సెప్టెంబర్ నెలలో విదేశీ ఇన్వెస్టర్లు తొమ్మిది నెలల గరిష్ట స్థాయిలో రూ.57,724 కోట్ల విలువైన వాటాలు కొనుగోలు చేశారు. ఈ ఏడాది ఏప్రిల్ %-% మే నెలల్లో రూ.34,252 కోట్ల విలువైన వాటాలు ఉపసంహరించారు ఎఫ్‌పీఐలు. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ 2025 జనవరిలో బాధ్యతలు స్వీకరిస్తారు. అమెరికా అధ్యక్ష ఎన్నికలతోపాటు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు కార్పొరేట్ సంస్థల ఫలితాలు, రిటైల్ ఇన్వెస్టర్ల వ్యవహార శైలి తదితర అంశాలను బట్టి ఎఫ్‌పీఐలు ప్రభావితం అవుతాయి.


# జన గణనపై మీనమేషాలు

న్యూఢిల్లీ : 2021లో జరగాల్సిన జనగణన చాలా ఆలస్యంగా వచ్చే సంవత్సరంలో ప్రారంభం కావచ్చని ఇటీవల వార్తలొచ్చాయి. అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడనప్పటికీ విశ్వసనీయ వర్గాలు తెలిపిన దాని ప్రకారం జనగణన జరిగిన తరువాత లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉంటుంది. 2029 నాటికి అమలు చేస్తామన్న మహిళా రిజర్వేషన్లు కూడా జనాభా లెక్కలతో ముడి పడి ఉన్నాయి.. మోడీ, అమిత్ షా ద్వయం అదేపనిగా ఊదరగొడుతున్న జమిలి ఎన్నికల మాట సరేసరి. జనగణనపై ప్రభుత్వం ఇంకా మీనమేషాలు లెక్కిస్తూనే వుంది. జనాభా లెక్కల సేకరణ, జాతీయ జనాభా రిజిస్టర్ (ఎన్‌పిఆర్), డి లిమిటేషన్ వంటివి చేపట్టేందుకు ఎలాంటి నిర్దిష్ట టైమ్‌టేబిల్ ఏదీ ఇంతవరకు వెలువడలేదు. రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్ ఆఫ్ ఇండియా మృత్యుంజరు కుమార్ నారాయణ్ సెంట్రల్ డిప్యుటేషన్ గడువును 2026 ఆగస్టు వరకు పొడిగించిన నేపథ్యంలో జనాభా లెక్కల సేకరణ వచ్చే ఏడాది ప్రారంభమవుతుందన్న సంకేతాలు వెలువడ్డాయి. 2011 జనాభా లెక్కల సేకరణకు ఏడాది ముందు నుంచే హౌస్ లిస్టింగ్, ఎన్యూమరేషన్ ప్రక్రియ మొదలైంది. ఆ మూస ప్రకారం 2025 జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ పది మాసాల క్రితమే మొదలు కావాల్సింది. జనాభా రిజిస్ట్రార్ సేకరించిన గణాంకాల రిపోర్టును ప్రకటించడానికి ముందు రాష్ట్రాల శాసన సభలు సాధారణ మెజార్టీతో దానిని ఆమోదించాల్సి ఉంటుంది. . ఈ లాంఛనాలన్నీ పూర్తయ్యేందుకు తగినంత వ్యవధి అవసరం.

# భారత్ పర్యటనకు రష్యా ఫస్ట్ డిప్యూటీ పీఎం..



న్యూఢిల్లీ : రష్యా మొదటి ఉప ప్రధాని డెనిస్ మంటురోవ్ భారత్‌లో పర్యటించనున్నట్లుగా ఆ దేశ రాయబార కార్యాలయం ఆదివారం పేర్కొంది. ఇందులో భాగంగా నవంబర్ 11న ముంబయిలో జరగనున్న రష్యన్-ఇండియన్ బిజినెస్ ఫోరమ్ ప్లీనరీ సెషన్‌లో ఆయన పాల్గొననున్నారని తెలిపింది. ఇరు దేశాల పారిశ్రామికవేత్తల మధ్య సహకారం, రవాణా లాజిస్టిక్స్, ఫైనాన్స్, డిజిటల్ టెక్నాలజీలు సంబంధాలను విస్తరించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని వెల్లడించింది. దీనిని బిజినెస్ కౌన్సిల్ ఫర్ కోఆపరేషన్ విత్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ నిర్వహిస్తోందని రాయబార కార్యాలయం పేర్కొంది. ఈ సమావేశాల వల్ల ఇరుదేశాల మధ్య సంబంధాలు మరింత బలపడే అవకాశం ఉందని తెలిపింది. నవంబర్ 12న ఇంటర్‌గవర్నమెంటల్ రష్యన్-ఇండియన్ కమిషన్ నిర్వహించే కీలక సమావేశంలో డెనిస్ మంటురోవ్ భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్(%ూ జీుఅంష్ఠుఅఝీ%)తో సమావేశం అవుతారని వెల్లడించింది. ఇందులో భాగంగా వాణిజ్య, ఆర్థిక, శాస్త్రీయ, సాంకేతిక, సాంస్కృతిక సహకారానికి సంబంధించిన విషయాలపై చర్చలు జరుగుతాయని తెలిపింది. భారత పర్యటనలో భాగంగా రష్యా ఉప ప్రధాని ఇతర ద్వైపాక్షిక సమావేశాల్లోనూ పాల్గొంటారని రాయబార కార్యాలయం పేర్కొంది.



# చైనాలో ఇండొనేషియా నేత పర్యటన

బీజింగ్ : చైనా, ఇండోనేషియా సంబంధాల్లో కొత్త అధ్యాయం ఆరంభమవుతుందని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం చైనాలో పర్యటిస్తున్న ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబౌ సుబియాంతో శనివారం జిన్‌పింగ్‌తో సమావేశమయ్యారు. వీరిరువురూ పలు అంశాలపై చర్చలు జరిపారు. అక్టోబరులో అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన సుబియాంతొ జరుపుతున్న తొలి విదేశీ పర్యటన ఇదే. స్వావలంబన, సంఘీభావం, సహకారం, పరస్పర సహకారం, సమాన అవకాశాలు కోసం ఇరు దేశాలు కలిసి పని చేయాలని నిర్ణయించాయి. ఇటీవలి కాలంలో ఇండోనేషియాలో సహజ వనరుల వెలికితీతతో చైనా కంపెనీలు పాలు పంచుకుంటున్నాయి. రెండు దేశాల మధ్య సంబంధాలు బలోపేతమవుతున్నాయని సుబియాంతో అన్నారు. మొత్తంగా ఆసియా ప్రాంత శాంతి, సుస్థిరతలకు, ప్రజల సంక్షేమానికి, ఇరు దేశాల ప్రజల పరస్పర లబ్దికి కలిసి కృషి చేయనున్నట్లు తెలిపారు. అంతకుముందు బీజింగ్‌లోని గ్రేట్ హాల్ ఆఫ్ ది పీపుల్‌లో సుబియాంటోకు జిన్‌పింగ్ స్వాగతం పలికారు. చర్చల అనంతరం ఇరు దేశాల అధికారులు పలు మెమమోరాండాలపై సంతకాలు చేశారు. సముద్ర జలాల భద్రత, జల వనరుల సహకారం వంటి అంశాలపై అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకున్నారు.

శుక్రవారం చైనా చేరుకున్న సుబియాంటో చైనా ప్రధాని లీ కియాంగ్‌తో కూడా సమావేశమయ్యారు. ఇక్కడ నుండి ఆయన అమెరికా వెళ్లనున్నారు. అటుపై పెరూ, బ్రెజిల్, బ్రిటన్‌ల్లో కూడా పర్యటించనున్నారు.

# ఖలిస్తానీ తీవ్రవాది నిజ్జర్ సన్నిహితుడు అర్ష్ దల్లా అరెస్ట్



గతేడాది కెనడాలో హత్యకు గురైన ఖలిస్తానీ తీవ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ సన్నిహిత అనుచరుడు అర్ష్ దల్లా అలియాస్ అర్ష్‌దీప్ సింగ్‌ను కెనడా పోలీసులు అరెస్ట్ చేశారు. భారత జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) మోస్ట్ వాంటెడ్ నేరగాళ్ల జాబితాలో అర్ష్ దల్లా పేరు కూడా ఉంది. అక్టోబరు చివరి వారంలో కెనడాలోని మిల్టన్ పట్టణంలో ఖలిస్తానీ తీవ్రవాదులు కాల్పులు జరిపిన ఘటన వెనుక అర్ష్ దల్లా ఉన్నాడని భారత నిఘా వర్గాలు గుర్తించాయి. దానిపై ప్రస్తుతం హాల్టన్ రీజియనల్ పోలీస్ సర్వీసు దర్యాప్తు చేస్తోంది. అర్ష్ దల్లా అరెస్టు విషయంలో కెనడా, భారత నిఘా సంస్థలు సమన్వయంతో పనిచేసినట్టు తెలుస్తోంది. అర్ష్ దల్లా తన భార్యతో కలిసి దాదాపు గత నాలుగేళ్లుగా కెనడాలోనే ఉంటున్నాడు. ఖలిస్తానీ టైగర్ ఫోర్స్ అనే తీవ్రవాద సంస్థకు గతంలో హర్దీప్‌సింగ్ నిజ్జర్ సారథ్యం వహించేవాడు. గత సంవత్సరం నిజ్జర్ హత్యకు గురయ్యాక.. ఆ సంస్థను అర్ష్ దల్లా లీడ్ చేస్తున్నాడని విచారణలో గుర్తించారు. ఈ ఏడాది సెప్టెంబరులో పంజాబ్‌లోని మోగా జిల్లాలో కాంగ్రెస్ నేత బల్జిందర్ సింగ్ బల్లి హత్యకు గురయ్యారు. ఈ హత్యను చేయించింది తానేనని అప్పట్లో అర్ష్ దల్లా ప్రకటించుకున్నాడు. తన తల్లిని పోలీసులు కస్టడీలోకి తీసుకోవడానికి కారకుడు అయినందు

# బుల్డోజర్ న్యాయం ఆమోదయోగ్యం కాదు



న్యూఢిల్లీ : బుల్డోజర్ల ద్వారా న్యాయాన్ని అందించడం ఏ నాగరిక న్యాయ వ్యవస్థకూ తెలియని విషయమని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. చట్ట ప్రకారం అది ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేసింది. ఆస్తులను ధ్వంసం చేస్తామని బెదిరిస్తూ పౌరుల గొంతుకలను అణచివేయలేరని తెలిపింది. ఇలాంటి చర్యలను అనుమతిస్తే 300-ఎ కింద రాజ్యాంగం గుర్తించిన ఆస్తి హక్కు మృతప్రాయం అవుతుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలో న్యాయమూర్తులు జెబి పార్దివాలా, మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం చెప్పింది. ఈ నెల 6వ తేదీన ఇచ్చిన ఆదేశాలలో దేశ అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. 2019లో రహదారి విస్తరణ పేరుతో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఓ వ్యక్తి ఇంటిని కూల్చివేసింది. నోటీసు ఇవ్వకుండానే ప్రభుత్వం తన ఇంటిని ధ్వంసం చేసిందని ఆరోపిస్తూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం ఆ వ్యక్తికి నష్టపరిహారంగా ఇరవై ఐదు లక్షల రూపాయలు అందజేయాలని ఆదేశిస్తూ పలు వ్యాఖ్యలు చేసింది. ఆ వ్యాఖ్యలు శనివారం మీడియాకు అందుబాటులోకి వచ్చాయి. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ చర్య ఏకపక్షంగా ఉన్నదని, ఇతరుల మనోభావాలను పట్టించుకోకుండా అధికార దర్పంతో ప్రవర్తించారని, ఇలాంటి చర్యలకు చట్టపరంగా అనుమతి లేదని న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రభుత్వ చర్యపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఏ అధికారిని లేదా ఏ విభాగాన్ని అయినా ఇలాంటి చట్టవిరుద్ధ ప్రవర్తనకు పాల్పడడానికి అనుమతిస్తే వారు కొందరిని లక్ష్యంగా చేసుకొని ప్రతీకారంతో ఆస్తులను కూల్చివేసే ప్రమాదం ఉన్నదని తెలిపింది. 'పౌరుల ఆస్తులు, ఇళ్లను ధ్వంసం చేస్తామని బెదిరించడం ద్వారా వారి గొంతుకలను అణచివేయలేరు. మానవులకు అంతిమంగా భద్రత కల్పించేది నివాసమే. ప్రజల ఆస్తులను చట్టవిరుద్ధంగా ఆక్రమించడాన్ని, ఆక్రమణలను చట్టం నిస్సందేహంగా క్షమించదు. చట్టవిరుద్ధమైన ఆక్రమణల విషయంలో మున్సిపల్, పట్టణ ప్రణాళిక చట్టాలలో అనేక నిబంధనలు ఉన్నాయి' అని సుప్రీంకోర్టు తన ఆదేశాలలో వివరించింది.

# అమెరికా వ్యాప్తంగా ట్రంప్ వ్యతిరేక నిరసనలు




వాషింగ్టన్ : అమెరికా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్‌కు వ్యతిరేకంగా ఆదేశ వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. న్యూయార్క్ నగరం నుంచి సియాటెల్ నగరం వరకూ దేశంలోని ప్రధాన నగరాల్లో నిరసనకారులు వీధుల్లోకి వచ్చి ట్రంప్‌పై తమ వ్యతిరేకతను వెల్లడించారు. పునరుత్పత్తి హక్కులకు వ్యతిరేకంగా ట్రంప్ చేసిన వ్యాఖ్యలు, కార్మికుల హక్కులు, వలసవాదంపై ట్రంప్ విధానాలను ప్రజలు వ్యతిరేకించారు. శుక్ర, శనివారాల్లో ఈ నిరసనలు జరిగాయి. న్యూయార్క్ నగరంలో న్యాయవాద గ్రూపులు కూడా నిరసనల్లో పాల్గొన్నాయి. 'మహిళలు ఇంకా ఎంత కాలం స్వేచ్ఛ కోసం నిరీక్షించాలి', 'మేం వెనక్కి వెళ్లం' అనే ప్లకార్డులు ప్రదర్శించారు. వాషింగ్టన్ డిసిలో హెరిటేజ్ ఫౌండేషన్ బయట మహిళలు మార్చ్ నిర్వహించారు. 'నాకు స్వేచ్ఛ ఎక్కడుంది?, నాకు అవకాశం ఏది' అంటూ నినాదాలు చేశారు. సీటెల్‌లోని స్పేస్ నీడిల్ వెలుపల నిర్వహించిన నిరసనల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. 'యుద్ధం, అణిచివేత, మారణహోమానికి వ్యతిరేకంగా పోరాడండి' అని నినాదాలు చేశారు. ఈ నిరసనల్లో కొంత మంది పాలస్తీనియన్లకు సంఘీభావంగా రెయిన్‌కోట్లు, కెఫియాలు ధరించారు. ఒరెగాన్‌లోని పోర్ట్‌ల్యాండ్‌లోని సిటీ హాల్ వెలుపల, పెన్సిల్వేనియాలోని పిట్స్‌బర్గ్‌లోనూ ఈ ట్రంప్ వ్యతిరేక నిరసనలు జరిగాయి. 'ట్రంప్ పాలనలో ఏమి జరుగుతుందో అని మేం భయపడుతున్నాం' అని తెలిపారు.

# స్వాతంత్ర్య సమరయోధులను బలిగొన్న వారితో మోడీ జట్టు



ముంబయి : మనకు స్వాతంత్ర్యం తెచ్చిన వ్యక్తిని బలిగొన్న వారితో బిజెపి నాయకులు ఉన్నారని కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అన్నారు. కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, శివసేన (యుటిబి) నేత సంజరు రౌత్, ఎన్‌సిపి (ఎస్‌పి) నాయకులు సుప్రియా సూలే ఇతర కూటమి నేతలు ఆదివారం ముంబైలో ఈ మేనిఫెస్టో విడుదల చేశారు. ఈ సందర్భంగా మీడియాతోనూ, 'సేవ్ కానిస్టిట్యూషన్' సదస్సులోనూ ఖర్గే ప్రసంగించారు. 'ఏక్ హైన్‌తో సేఫ్ హై (ఒకటిగా ఉంటే సురక్షితంగా ఉంటాం)' అన్న ప్రధాని మోడీ నినాదంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఏ నినాదం పనిచేస్తుందో నాకు తెలియదు.. మాకు స్వాతంత్ర్యం తెచ్చిన వ్యక్తిని చంపిన వారితో మీరు కూడా ఉన్నారు' అని మహాత్మాగాంధీ హత్యను ప్రస్తావిస్తూ వ్యాఖ్యానించారు. 'బాతేంగేతో కటేంగే' (విభజిస్తే నశించిపోతాం) అన్న ఉత్తర ప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్ నినాదాన్ని ప్రస్తావిస్తూ%ౌ% దీని అర్థమేమిటని ఖర్గే ప్రశ్నించారు. 'ఎవరిని బెదిరించారు? ఏదైనా సమస్య ఉందా? నిజానికి దేశం ముప్పును ఎదుర్కొంటోంది ఆర్ఎస్ఎస్, బిజెపి, మోడీ, అమిత్‌షా నుంచి' అని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చునని, కానీ వారు (బిజెపి) ప్రజాస్వామ్యాన్ని కూల్చివేయాలనుకుంటున్నారని అన్నారు. దేశాన్ని సమైక్యంగా ఉంచడానికి ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ తమ ప్రాణాలను త్యాగం చేశారని చెప్పారు. రాహుల్‌గాంధీ సంక్షిప్త రాజ్యాంగ కాపీని తీసుకెళ్లడంపైనా బిజెపి నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. 2017లో అప్పటి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు అలాంటి కాపీనే బహుమతిగా ప్రధాని మోడీ అందజేశారని గుర్తు చేశారు.

# ఢిల్లీలో పడిపోయిన గాలి నాణ్యతలు

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో గాలినాణ్యతలు పడిపోయాయి. శనివారం కూడా 'వెరీ పూర్' కేటగిరీ వద్ద గాలి నాణ్యతలు నమోదయ్యాయి. ఈరోజు ఉదయం 9 గంటల సమయంలో 349 వద్ద గాలి నాణ్యతలు నమోదయ్యాయని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది. దీంతో ఢిల్లీవాసులకు అనారోగ్య సమస్యలు తీవ్రమవుతున్నాయి. ముక్కు కారడం, తుమ్ములు,

దగ్గు, శ్వాస సమస్యలతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు శ్వాస సమస్యలతో ఆసుపత్రుల్లో చేరికలు ఎక్కువవుతున్నాయని మేదాంత ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ అరవింద్ కుమార్ తెలిపారు. ఇలాంటి సమయంలో పాఠశాలలను మూసివేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాగా, ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో గాలి నాణ్యతలు తీవ్రంగా పడిపోయాయి. జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం 315, అలీపూర్ 385, అరబిందో మార్గ్ 206, బురారి క్రాసింగ్ 356, ద్వారకా సెక్టార్ 367, ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం 338, లోధి రోడ్ 307, నజాఫ్‌గర్ 357, ఆర్‌కె పురం 371 వద్ద గాలి నాణ్యతలు నమోదయ్యాయని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది.

# తల్లిదండ్రుల ఘర్షణ.. మృతి

### వీడియో గేమ్‌లో లీనమైన కుమారుడు..!

వాషింగ్టన్: తల్లిదండ్రులు గొడవపడి ఒకరిపైఒకరు దాడి చేసుకొని మృతి చెందినప్పటికీ పక్కగదిలో ఉన్న వారి 11 ఏండ్ల కుమారుడు వీడియో గేమ్ లో లీనమైన ఘటన అమెరికాలో జరిగింది. స్థానిక మీడియా ద్వారా ఈ ఘటన వెలుగుచూసింది. హాలోవీన్ వేడుకల సందర్భంగా.. గత నెల 31వ తేదీన వాషింగ్టన్‌లోని లాంగ్‌వ్యూలో నివాసముంటున్న జువాన్ ఆంటోనియో అల్వారాడో (38), సిసిలియా రోబుల్స్ (39) దంపతులు గొడవపడ్డారు. ఒకరిపైఒకరు దాడి చేసుకున్నారు. అయితే పక్కగదిలో ఉన్న వారి 11 ఏండ్ల బాలుడు మాత్రం వీడియో గేమ్‌లో లీనమయ్యాడు. చివరకు రక్తపు మడుగులో ఉన్న తల్లిదండ్రులను చూసిన ఆ బాలుడు 911కి ఎమర్జెన్సీ కాల్ చేసి విషయాన్ని పోలీసులకు చెప్పినట్లు స్థానిక మీడియా తెలిపింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాల సమీపంలో కత్తితోపాటు తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. కుటుంబ కలహాల కారణంగానే దంపతులిద్దరూ గొడవకు దిగి ఒకరినొకరు దాడి చేసుకొని ఉండొచ్చని భావిస్తున్నారు. దంపతుల మృతికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# లెబనాన్, గాజాపై ఇజ్రాయిల్ భీకర దాడులు



గాజాస్ట్రిప్ : లెబనాన్, ఉత్తర గాజా స్ట్రిప్‌లపై ఆదివారం ఇజ్రాయిల్ నరమేధం కొనసాగించింది. ఈ దాడుల కారణంగా గాజాస్ట్రిప్‌ల్లో 13 మంది చిన్నారులతో 30 మంది ప్రాణాలు కోల్పోయారు. లెబనాన్‌లో మరో 20 మంది మరణించారు. లెబనాన్‌లో తూర్పు బెకా లోయలోని బాల్‌బెక్ సమీప ప్రాంతంపైన, బీరూట్‌కు ఉత్తరాన ఉన్న అల్మాట్ గ్రామంపైన ఇజ్రాయిల్ ఆదివారం వైమానిక దాడికి పాల్పడింది. ఈ దాడుల్లో 20 మంది మరణించారని, మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారని లెబనాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ దాడుల గురించి ఇజ్రాయిల్ ఇప్పటి వరకూ స్పందించలేదు. ఉత్తర గాజా జబాలియా పట్టణంలోని శరణార్థుల శిబిరంపైన, ఒక నివాస గృహంపైన ఆదివారం ఇజ్రాయిల్ దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో 30 మంది మరణించగా, మరో 30 మంది గాయపడ్డారు. మృతుల్లో 13 మంది చిన్నారులు, తొమ్మిది మంది మహిళలు ఉన్నారు. శరణార్థుల శిబిరం వద్ద 25 మంది మరణించారని, ఈ ప్రాంతంలో సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయని మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని గాజా నగరంలోని అల్ అహ్లీ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ ఫాడెల్ నయీమ్ తెలిపారు. నివాస గృహంపై చేసిన దాడిలో హమాస్ ప్రభుత్వంలోని మంత్రి వేల్ అల్-ఖౌర్, ఆయన భార్య, ముగ్గురు పిల్లలు మరణించారు. ఈ విషయాన్ని పాలస్తీనా పౌర రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఉగ్రవాదులను ఏరివేసే లక్ష్యంతోనే ఈ దాడులు చేశామని చెబుతున్న ఇజ్రాయిల్%ౌ% చిన్నారులు, మహిళలే అధిక సంఖ్యలో మరణించడంపై ఎలాంటి వివరణ ఇవ్వలేదు.

# సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ : దేశ 51వ సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని అశోక్ హాల్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. ఎన్నికల బాండ్లు, అధికరణం 370 తదితర కేసుల్లో సంజీవ్ ఖన్నా కీలక తీర్పులిచ్చారు. ఈ కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని మోడీ, కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ సహా తదితరులు హాజరయ్యారు. సీజేఐగా జస్టిస్ డి.వై.చంద్రచూడ్ పదవీకాలం ఆదివారంతో ముగిసింది. ఆయన స్థానంలో కొత్త సీజేఐ బాధ్యతలు స్వీకరించారు. 2025 మే రెండో వారం వరకూ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సంజీవ్ ఖన్నా వ్యవహరిస్తారు. ఖన్నా కుటుంబం నుంచి హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులైన వారిలో సంజీవ్ ఖన్నా మూడో వ్యక్తి. ఆయన తండ్రి దేవీరాజ్ ఖన్నా ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వహించారు. సుప్రీంకోర్టు జస్టిస్ హెచ్‌ఆర్ ఖన్నాకు సమీప బంధువు. జస్టిస్ సంజీవ్ ఖన్నా పలు చారిత్రక తీర్పులు ఇచ్చిన వారిలో ఒకరు. ఇవిఎంలకు సంబంధించిన తీర్పుతోపాటు ఎన్నికల బాండ్ల రద్దు, 370 ఆర్టికల్ రద్దు, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ వంటి కేసుల్లో తీర్పులు ఇచ్చారు.



## రాత్రిపూట నీళ్లతో ఈ పదార్థాన్ని తాగితే మధుమేహం దరిచేరదు..!

మధుమేహం ఉన్నవారు రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉంటే, మీరు రక్తంలో చక్కెరను నియంత్రించాలనుకుంటే, తినడం మరియు త్రాగడం గురించి నిరంతరం ఒత్తిడికి గురవుతారు డైట్ మరియు ఎక్సర్‌సైజ్ రెండింటిపైనా శ్రద్ధ వహించాలి. లవంగం ఆయుర్వేద మూలిక అయిన మధుమేహంలో రక్తంలో చక్కెర స్థాయి నిరంతరం ఎక్కువగా ఉంటే లవంగం నీటిని నివారణగా ఉపయోగించాలి. ఇందులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. మధుమేహం అనేది ఒక తాపజనక వ్యాధి. రాత్రిపూట లవంగం నీరు త్రాగడం వల్ల మధుమేహం కారణంగా అధిక శరీర బరువు తగ్గుతుంది, ఈ సందర్భంలో, లవంగం నీటిని రాత్రిపూట త్రాగడం వల్ల జీవక్రియ పెరుగుతుంది మరియు కొవ్వు వేగంగా కరిగిపోతుంది. దీనివల్ల బరువు తగ్గడంతోపాటు మధుమేహం అదుపులో ఉంటుంది. లవంగాలలో యాంటీ బాక్టీరియల్ గుణాలు పుష్కలంగా ఉన్నాయి.డయాబెటిక్ పేషెంట్లలో రోగ నిరోధక శక్తి తగ్గిపోతుంది, దీని వలన వారు చాలా త్వరగా జబ్బు పడటం మొదలు పెడతారు లవంగం నీరు తాగడం వల్ల సహజంగా రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ప్రతిరోజూ రాత్రిపూట లవంగం నీటిని తాగడం వల్ల జీర్ణవ్యవస్థ బలపడుతుంది. ఇది కడుపు ఉబ్బరం, మలబద్ధకం, హైపర్‌యాసిడిటీ వంటి సమస్యలను పరిష్కరిస్తుంది. డయాబెటిక్ పేషెంట్లలో ఈ జీర్ణ సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయి.



## నిద్రపోతున్నప్పుడు కాళ్లలో నరాలు లాగుతున్నాయా?

శరీరంలో సోడియం, పొటాషియం లేదా కాల్షియం లోపం, హిమోగ్లోబిన్ లేదా శరీరంలో డీహైడ్రేషన్ ఏర్పడినప్పుడు అనారోగ్య సిరలు ఏర్పడతాయి. దీన్ని ఎలా పరిష్కరించాలో ఇక్కడ ఉంది. కాళ్లను సున్నితంగా సాగదీసి మడవండి: నిద్రపోతున్నప్పుడు హఠాత్తుగా కాళ్లలోని నరాలు బిగుతుగా మారితే ప్రభావితమైన కాళ్లను మెల్లగా చాచి మడవండి. ఇలా చేయడం వల్ల మీ కాళ్లలోని నరాలు రిలాక్స్ అవుతాయి మరియు నొప్పి తగ్గుతుంది. వేడి లేదా చల్లటి మసాజ్: రాత్రి సమయంలో కాళ్లు లాగినప్పుడు నొప్పిగా ఉంటుంది. అప్పుడు, ప్రభావిత ప్రాంతాలను వేడి లేదా ఐస్ ప్యాక్‌లతో మసాజ్ చేయండి. ఇది వాపు మరియు నొప్పిని తగ్గిస్తుంది. దీని కోసం మీరు వేడి నీటి సంచిని ఉపయోగించవచ్చు.వ్యాయామం: రాత్రి భోజనం చేసిన తర్వాత నేరుగా పడుకోకండి, కాసేపు నడవడం లేదా మీ కాళ్లను సాగదీయడం లేదా మడతపెట్టడం ద్వారా వ్యాయామం చేయండి.

ఇది రాత్రిపూట మీ నరాలకు విశ్రాంతినిస్తుంది మరియు మీకు ప్రశాంతమైన నిద్రను అందిస్తుంది. నీరు: సాధారణంగా శరీరంలో నీటి కొరత ఉన్నప్పుడు వెరికోస్ వెయిన్స్ వస్తాయి. కాబట్టి, నిద్రపోయే ముందు పుష్కలంగా నీరు త్రాగాలి. దాహంతో నిద్ర పోకండి. వారానికోసారి మంచినీళ్లు తాగడం వల్ల కూడా మేలు జరుగుతుంది.ఎలివేట్: నిద్రపోతున్నప్పుడు వీలైనంత సూటిగా పడుకోవద్దు. ఇది కాలులోని నరాలను లాగుతుంది. కాబట్టి, మీ కాళ్లను కొంచెం ఎత్తులో ఉంచడం వల్ల నరాలు విశ్రాంతి పొందుతాయి

# విటమిన్ డి లోపం ఉందని తెలిపే సంకేతాలు

మన శరీరం యొక్క మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి విటమిన్ డి అవసరం. ఇది రక్తంలో కాల్షియం స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది.ఎముకల ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. ఎముకల నిర్మాణం మరియు కణజాల ఆరోగ్యానికి కాల్షియం మరియు భాస్వరం యొక్క శోషణకు సహాయపడుతుంది. ఇది మాత్రమే కాదు, ఇది మన శరీరంలోని నాడీ వ్యవస్థ, రోగనిరోధక వ్యవస్థ, కండరాల వ్యవస్థ సక్రమంగా పనిచేయుడానికి దోహదపడుతుంది. మన శరీరంలో విటమిన్ డి లోపిస్తే, మన రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది. ఇది నిరాశ మరియు ఆందోళన వంటి అనేక లక్షణాలను ఇస్తుంది. మీ శరీరంలో విటమిన్ డి తక్కువగా ఉందని సూచించే సాధారణ లక్షణాలు మరియు సంకేతాలు ఇక్కడ ఉన్నాయి. తరచుగా వచ్చే వ్యాధులు:విటమిన్ డి లోపం ఉన్నవారిలో రోగనిరోధక శక్తి బలహీనంగా ఉంటుంది. మీరు తరచుగా అనారోగ్యానికి గురవుతుంటే, చిన్నపాటి ఇన్‌ఫెక్షన్‌లతో అనారోగ్యానికి గురవుతుంటే, మీ శరీరంలో విటమిన్ డి లోపం ఉందని అర్థం. విటమిన్ డి లోపం వల్ల కూడా కొందరికి తరచుగా



జ్వరం వస్తుంది.అలసట: విటమిన్ డి లోపం అలసట మరియు అలసట వంటి లక్షణాలను కలిగిస్తుంది. విటమిన్ డి సప్లిమెంట్లను తీసుకునేవారిలో అలసట తగ్గుతుందని కొన్ని అధ్యయనాలు కనుగొన్నాయి.డిప్రెషన్ మరియు ఆందోళన: విటమిన్ డి లోపాన్ని తగ్గించడం లేదా విటమిన్ డి సప్లిమెంట్లను తీసుకోవడం వల్ల డిప్రెషన్ తగ్గుతుందా అనే దానిపై పరిశోధన కొనసాగుతోంది. విటమిన్ డి లోపం ఉన్నవారిలో డిప్రెషన్ ఎక్కువగా ఉన్నట్లు అనేక అధ్యయనాలు కనుగొన్నాయి. వెన్నునొప్పి: తగ్గిన కండరాల బలం మీ వెనుక మరియు మెడ కండరాలపై మరింత ఒత్తిడిని కలిగిస్తుంది. ఇది వెన్నునొప్పికి దారి తీస్తుంది.విటమిన్ డి సరైన కండరాల పనితీరుకు అవసరం. విటమిన్ డి లోపం ఉన్నవారిలో బలహీనత, నొప్పి, కండరాల ఒత్తిడి వంటి లక్షణాలు కనిపిస్తాయి. కాల్షియం శోషణకు మరియు బలమైన, దృఢమైన ఎముకలను నిర్వహించడానికి విటమిన్ డి అవసరం. విటమిన్ డి లోపం వల్ల ఎముకలు మృదువుగా ఉంటాయి. దీనివల్ల ఎముకల సాంద్రత తగ్గుతుంది. బోలు ఎముకల వ్యాధి మరియు ఎముక పగుళ్లు పెరిగే ప్రమాదం. కొత్త జుట్టు పెరుగుదలతో సహా జుట్టు ఆరోగ్యంలో విటమిన్ డి ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. విటమిన్ డి లోపం జుట్టు పెరుగుదలను తగ్గిస్తుంది. ఇది జుట్టు రాలడానికి కూడా కారణమవుతుంది. విటమిన్ డి లోపం వల్ల బరువు పెరుగుతారు. ఊబకాయం ఉన్న వ్యక్తులు, అదనపు కొవ్వు కణాలు కలిగి ఉండటం కూడా విటమిన్ డి లోపానికి సూచన. కొవ్వు కణాలు విటమిన్లను నిల్వ చేస్తాయి. అయినప్పటికీ, విటమిన్లు రక్తప్రవాహంలోకి తగినంతగా విడుదల చేయబడవు. శస్త్రచికిత్స లేదా గాయం తర్వాత మచ్చ కూడా ఆలస్యంగా విటమిన్ డి లోపాన్ని సూచిస్తుంది.

విటమిన్ డి గాయం నయం ప్రక్రియలో కొత్త చర్మం ఏర్పడటానికి అవసరమైన సమ్మేళనాల ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. ఇన్ఫ్లమేషన్‌ను నియంత్రించడంలో మరియు ఇన్‌ఫెక్షన్‌లతో పోరాడడంలో విటమిన్ డి పాత్ర పోషిస్తుంది. విటమిన్ డి చర్మం యొక్క రోగనిరోధక వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. తామర చర్మం యొక్క వాపు, చికాకు మరియు వాపుకు కారణమవుతుంది. విటమిన్ డి మన శరీరంలోని ఎముకలు, కండరాలు, నరాలు మరియు రోగనిరోధక వ్యవస్థకు మేలు చేసే ముఖ్యమైన పోషకం. మీ శరీరంలో పై సంకేతాలు లేదా లక్షణాలు ఏవైనా ఉంటే, నిపుణుడిని సంప్రదించి విటమిన్ డి పరీక్ష చేయించుకోండి.

# పళ్ళు తోముకునే ముందు

## నీరు త్రాగడం ఆరోగ్యమేనా!

సాధారణంగా మనమందరం ఉదయాన్నే ఇంటి పని ముగించుకుని, బ్రష్ చేసి, అల్పాహారం తీసుకున్న తర్వాత నిద్రలేస్తాము.కానీ కొందరు మాత్రం ఉదయం లేవగానే ఒకటి రెండు గ్లాసుల నీళ్లు తాగుతుంటారు. కాబట్టి మీరు పళ్ళు తోమకుండా నీరు త్రాగితే ఏమి జరుగుతుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? రోజూ బ్రష్ చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారు. పళ్లు తోముకోవడం వల్ల మన నోరు శుభ్రంగా ఉంటుంది. ఉదయాన్నే కాదు, రాత్రి పడుకునే ముందు కూడా బ్రష్ చేసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. ఎందుకంటే రోజుకు రెండు సార్లు పళ్ళు తోముకోవడం వల్ల అనేక వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చు. కానీ మనలో చాలామంది పళ్ళు తోముకునే ముందు. అంటే ఖాళీ కడుపుతో నీళ్లు తాగడం. ఇది చాలా మంచి పద్ధతి అని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఇటీవలి అధ్యయనాల ప్రకారం.. పళ్లు తోముకునే ముందు ఒక గ్లాసు నీరు తాగడం వల్ల మీ శరీరంపై సానుకూల ప్రభావం చూపుతుంది.చాలా మంది ఉదయాన్నే ఇంటి పనులు ముగించుకుని పళ్లు తోముకుని టీ, కాఫీలు తాగుతూ ఉంటారు. చాలా మంది రోజువారీ జీవితం ఇలాగే ఉంటుంది. కానీ కొందరు మాత్రం పళ్లు తోముకునే ముందు టీ లేదా కాఫీ తాగి రోజును ప్రారంభిస్తారు. కానీ అది మీ ఆరోగ్యానికి మంచిది కాదు. టీ, కాఫీలు తాగి పళ్లు తోమకుండా తింటే దంతాల ఎనామిల్ చెడిపోతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఏ కారణం చేతనైనా పళ్ళు తోమకుండా కాఫీ, టీలతో కూడిన ఆహారం తీసుకోకండి. కానీ మీరు ఒక గ్లాసు లేదా రెండు గ్లాసుల నీరు మాత్రమే త్రాగవచ్చు. దీని వల్ల మీకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావు. ఉదయాన్నే పళ్లు తోముకునే ముందు ఎలాంటి ఆహారం లేదా పానీయాలు తీసుకోకూడదనేది నిజం. కానీ పళ్లు తోముకునే ముందు నీళ్లు తాగడం ఆరోగ్యానికి మంచిదని అధ్యయనాలు చెబుతున్నాయి. దీని వల్ల మీకు ఎలాంటి ప్రయోజనాలు లభిస్తాయో ఇప్పుడు చూద్దాం.ఉదయం నిద్ర లేవగానే ఖాళీ కడుపుతో నీళ్లు తాగితే శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. పళ్ళు తోముకునే ముందు నీళ్లు తాగడం వల్ల శరీరంలోని టాక్సిన్స్ తొలగిపోతాయని మీకు తెలుసా? నీరు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అంతే కాకుండా, ఈ అభ్యాసం కొన్ని రకాల ఇన్ఫెక్షన్లను కూడా నయం చేస్తుందని చెప్పబడింది. ఉదయం పళ్లు తోముకునే ముందు నీళ్లు తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. అంతే కాకుండా ఖాళీ కడుపుతో నీళ్లు తాగితే చర్మం కూడా ఆరోగ్యంగా ఉంటుంది. దీంతో మీ చర్మం మెరుస్తుంది. కాబట్టి పళ్లు తోముకునే ముందు నీళ్లు ఎక్కువగా తాగవచ్చని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. చాలా మందికి మలబద్ధకం, ఊబకాయం, మలబద్ధకం, అధిక రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలు ఉన్నాయి. అయితే పొద్దున్నే పళ్లు తోముకునే ముందు వేడినీళ్లు తాగితే ఎన్నో లాభాలున్నాయి. ఇది మీ నోటిని శుభ్రంగా ఉంచుతుంది.పళ్లు తోమకుండా నీళ్లు తాగితే నోటిలోకి బ్యాక్టీరియా వచ్చే అవకాశం ఉండదు. మరియు బ్యాక్టీరియా మీ దంతాల మీద నిర్మించదు. ఈ అభ్యాసం దంత క్షయం నుండి మిమ్మల్ని కాపాడుతుంది.కొందరికి నోటి దుర్వాసన ఉంటుంది. అలాంటి వారు నలుగురి మధ్య మాట్లాడేందుకు కూడా సిగ్గుపడతారు. ఈ రకమైన నోటి దుర్వాసన సమస్యతో బాధపడేవారికి పళ్ళు తోముకునే ముందు నీరు త్రాగడం మంచిది. ఇది నోటి దుర్వాసనను చాలా వరకు తగ్గిస్తుంది. కొందరికి నోరు ఎప్పుడూ పొడిబారుతుంది. ఎందుకంటే నోటిలో లాలాజలం స్రవించదు. కానీ నోరు పొడిబారడం వల్ల నోటి దుర్వాసన



వస్తుంది. ఈ సమస్య ఉన్నవారు ఉదయాన్నే నిద్రలేచి పళ్లు తోముకోకుండా ఒక గ్లాసు వేడినీళ్లు తాగితే నోటి దుర్వాసన పూర్తిగా పోతుంది. కొన్ని అలవాట్లు ఆసుపత్రికి వెళ్లకుండా నిరోధించడంలో సహాయపడతాయి. కాబట్టి ఉదయం పళ్లు తోముకునే ముందు ఒక గ్లాసు నీళ్లు తాగండి. అలాగే వాకింగ్, జాగింగ్, వ్యాయామం, యోగా వంటివి చేయాలి. ఈ పద్ధతులు మీ శరీరాన్ని ఫిట్‌గా, ఆరోగ్యంగా మరియు చురుకుగా ఉంచడంలో సహాయపడతాయి. పళ్లు తోమకుండా నీళ్లు తాగాలని అనిపించకపోతే ముందుగా ఆయిల్ పుల్లింగ్ చేసి తర్వాత నీళ్లు తాగండి. ఈ ఆయిల్ పుల్లింగ్ దంతాల సున్నితత్వం నుండి ఉపశమనం కలిగిస్తుంది. అలాగే నోటిలోని చెడు బ్యాక్టీరియా పూర్తిగా తొలగిపోయి నోటి దుర్వాసన తగ్గుతుంది. ఇది మీ దంతాల ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. ఒక టీస్పూన్ కొబ్బరి నూనెను మీ నోటిలో వేసి మీ దంతాల మీద రుద్దండి. అయితే వెంటనే ఉమ్మి వేయకూడదు.

# అధిక ప్రోటీన్ కోసం తప్పకుండా తినండి.!





శరీరాన్ని ఆరోగ్యంగా మరియు చురుకుగా ఉంచడానికి, ఇతర పోషకాలతో పాటు ప్రోటీన్ కూడా అవసరం. దీని లోపం వల్ల అలసట, బలహీనత, జుట్టు రాలడం, రోగనిరోధక శక్తి బలహీనపడటం, విపరీతమైన ఆకలి, చర్మం పొడిబారడం మొదలైన లక్షణాలు శరీరంలో ఎప్పటికప్పుడు కనిపించడం ప్రారంభిస్తాయి. శాకాహారులు ప్రోటీన్ లోపంతో బాధపడే అవకాశం ఉంది.

ఎందుకంటే మాంసాహారులు ప్రోటీన్ యొక్క ఉత్తమ వనరుగా పరిగణించబడతారు. అటువంటి పరిస్థితిలో, శాఖాహారులు వారి ఆహారంలో చీజ్ మరియు టోఫును చేర్చుకోవడం మంచిది.టోఫులో పోషకాలు: 100 గ్రాముల టోఫులో దాదాపు ఎనిమిది గ్రాముల ప్రోటీన్లు ఉంటాయని, అలాగే 100 గ్రాముల టోఫులో 65 కేలరీలు మాత్రమే ఉంటాయని డాక్టర్ అమిత్ కుమార్ చెప్పారు. టోఫులో ఉండే సూక్ష్మపోషకాల గురించి మాట్లాడితే, 100 గ్రాముల టోఫులో 7mg సోడియం, 121 mg పొటాషియం మరియు 0.3 గ్రా ఫైబర్ ఉన్నాయి. దీనితో పాటు, ఇందులో 35 శాతం కాల్షియం, 30 శాతం ఐరన్ మరియు 7 శాతం మెగ్నీషియం కూడా ఉన్నాయి.టోఫు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు– టోఫుని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండెకు మేలు జరుగుతుందని, ఇది ధమనులను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది మరియు కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను నివారించడంలో టోఫు ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది, ఇందులోని యాంటీఆక్సిడెంట్ లక్షణాలు శరీరంలో క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి.టోఫు తీసుకోవడం కూడా బరువు నిర్వహణలో సహాయపడుతుంది. ఇందులోని తక్కువ క్యాలరీ కంటెంట్ మరియు అధిక ప్రోటీన్ బరువు తగ్గడానికి ఆదర్శవంతమైన ఎంపిక.ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో టోఫు సహాయపడుతుంది,

ఇది బోలు ఎముకల వ్యాధి వంటి సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. టోఫు యొక్క ఇతర ప్రయోజనాలు జీర్ణవ్యవస్థను మెరుగుపరచడం మరియు మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడం. ఇందులోని ఫైబర్ జీర్ణక్రియ ప్రక్రియను సులభతరం చేస్తుంది, అయితే ఇందులోని పోషకాలు మెదడు పనితీరును ఉత్తేజపరిచేందుకు సహాయపడతాయి.

# గర్భిణీలు తప్పకుండా

## తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు



మామూలుగా స్త్రీలు గర్భిణిగా ఉన్నప్పుడు ఎన్నో రకాల జాగ్రత్తలు పాటించాలని వైద్యులు చెబుతూ ఉంటారు. కొన్ని రకాల ఆహార పదార్థాలు కచ్చితంగా తీసుకోవాలని మరికొన్ని తీసుకోకూడదని చెబుతూ ఉంటారు. మరి గర్భిణీ స్త్రీలు తప్పకుండా తినాల్సిన ఆహార పదార్థాలు ఏంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. గర్భధారణ సమయంలో స్త్రీల శరీరానికి జింక్ ఎంతో అవసరమైన ఖనిజాలలో ఒకటి. జింక్ తల్లి, పెరుగుతున్న బిడ్డ ఆరోగ్యానికి చాలా చాలా అవసరం. ఇవి శిశువు శారీరక ఎదుగుదలకు, మెదడు ఆరోగ్యానికి ఎంతో అవసరం. గర్భధారణ సమయంలో రోజుకు జింక్ ను 12 మి.గ్రా తీసుకోవాలట. రోగనిరోధక శక్తి, జీర్ణక్రియ, నరాల పనితీరు, జీవక్రియ రేటును పెంచడానికి జింక్ ఎక్కువగా ఉండే ఆహారాలను తినాలని చెబుతున్నారు. థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తి, జీవక్రియకు జింక్ అవసరం. జింక్ మహిళల్లో హార్మోన్ల ఉత్పత్తి, సెల్యులార్ పెరుగుదల అవసరాలకు కూడా సహాయపడుతుందట. చిక్కుళ్లు జింక్ కు మంచి మూలం. వేరుశెనగ, కాయ ధాన్యాలు, బీన్స్ మొదలైన వాటిలో గర్భిణులకు రోజుకు సరిపడా జింక్ ఉంటుంది. కాబట్టి వీటిని గర్భిణులు ఖచ్చితంగా డైట్ లో చేర్చుకోవాలని చెబుతున్నారు. అలాగే బాదం జీడిపప్పు వంటివి కూడా ఆహారంలో తప్పకుండా చేర్చుకోవాలని చెబుతున్నారు. ఇవి కూడా మీ రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. అలాగే మీ బిడ్డ ఎదుగుదలకు సహాయపడతాయి. పొద్దుతిరుగుడు విత్తనాలు కూడా గర్భిణులకు ప్రయోజనకరంగా ఉంటాయి. పొద్దుతిరుగుడు విత్తనాల్లో జింక్ పుష్కలంగా ఉంటుంది. వీటిని కూడా గర్భిణులు తమ ఆహారంలో చేర్చొచ్చు. ఇవి తల్లీ, బిడ్డను ఆరోగ్యంగా ఉంచుతాయని చెబుతున్నారు. గర్భిణులు రోజుకు ఒక గుడ్డైనా ఖచ్చితంగా తినాలి. గుడ్లు పోషకాల భాండాగారం. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ బి, విటమిన్ సి, విటమిన్ డి, విటమిన్ ఇ లు ఉంటాయి. గుడ్లలో కాల్షియం, సోడియం, పొటాషియం, మెగ్నీషియం, ఇనుము కూడా పుష్కలంగా ఉంటాయి. ఒక పెద్ద గుడ్డులో 5 శాతం జింక్ ఉంటుంది. గర్భిణులు ఖచ్చితంగా తీసుకోవాల్సిన వాటిలో పాలు, పాల ఉత్పత్తులు కూడా ఉన్నాయి. జింక్ ఎక్కువగా ఉండే ఈ ఆహారాలను మీ ఆహారంలో చేర్చడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందట. అలాగే స్త్రీలు తప్పకుండా తినాల్సిన ఆహార పదార్థాలలో చికెన్ అలాగే బంగాళదుంప లు కూడా ఒక్కటి. వీటిలో జింకు పుష్కలంగా ఉంటుంది.

# బీ కేర్ ఫుల్

-మొదటిపేజీ తరువాయి

ఒక కొత్త అనుభూతి కలిగిందన్నారు. శ్రీశైలం సమీపంలోని అక్కమహాదేవి గుహలు.. ట్రెక్కింగ్ కు ధ్యాన కేంద్రాలకు అనుకూలంగా ఉందన్నారు. తిరుపతి, శ్రీశైలం ప్రశాంతమైన ప్రదేశాలన్నారు. శ్రీశైలంలో రథోత్సవానికి ఇబ్బందులు లేకుండా రోడ్ల విస్తరణ...రింగ్ రోడ్డు నిర్మాణం చేశామన్నారు. కమిటీ వేసి మాస్టర్ ప్లాన్ లో భాగంగా శ్రీశైలంను దివ్య క్షేత్రం పర్యాటక కేంద్రంగా ఏర్పాటుకు శ్రీకారం చుడతామన్నారు.

రాష్ట్రాన్ని ప్రమోట్ చేయడానికి, రాష్ట్రంలో ఆర్థిక కార్యకలాపాలు పెంచడానికి, ఉపాధి, ఉద్యోగావకాశాలు సృష్టించడానికి అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలనూ ఉపయోగించుకోవాల్సిన అవసరముందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అభివృద్ధి జరగాలి.. సంపద సృష్టి జరగాలి.. అప్పుడే ఆదాయం పెరుగుతుంది. ఆదాయం పెరిగితే ఆ ఆదాయాన్ని పేదరిక నిర్మూలన కోసం సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టేందుకు అవకాశముంటుంది. అసలు సంపదే లేకుంటే అప్పులు చేసి అరకొర సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తే అది శాశ్వతం కాదు. ఇదే మాట అప్పుడూ చెప్పాను. ఇప్పుడూ అదే చెబుతున్నాను. నేటి ఆధునిక టెక్నాలజీని పూర్తిగా వినియోగించుకొని జీరో పావర్టీకి కృషిచేసి.. పేదలను కూడా పైకి తీసుకురావొచ్చు. ఒక ప్రభుత్వ విధానం వల్ల ప్రస్తుత తరాలతో పాటు భావితరాల భవిష్యత్తును మార్చేందుకు అవకాశముంటుంది. 25 ఏళ్ల ముందే నేను ఐటీని ప్రమోట్ చేశాను. దీనివల్ల అమెరికాలో అత్యధిక తలసరి ఆదాయం భారతీయులకొస్తోంది.

సీ-ప్లేన్‌తో ఎక్కడికక్కడ రవాణా సదుపాయాలు..

ప్రధాని నరేంద్ర మోదీగారుకూడా సీ-ప్లేన్ అభివృద్ధికి ముందుకొచ్చారని ముఖ్యమంత్రి వెల్లడించారు. నేనూ ప్రయత్నం చేశాను. మామూలుగా విమాన ఛార్జీలు ఎంతుంటాయో అదే విధంగా సీ-ప్లేన్ ఛార్జీలు కూడా ఉండే స్థాయికి తేగలిగితే ఈ రంగానికి మంచి భవిష్యత్తు ఉంటుంది. సీ-ప్లేన్‌కు ఎక్కడా విమానాశ్రయాలు అవసరం లేదు. 934 కి.మీ. మేర మనకు తీరప్రాంతం ఉంది. పక్కనే నగరాలున్నాయి. సీ-ప్లేన్ సహాయంతో పనులను చక్కబెట్టుకునే పరిస్థితి ఉంటుంది. రాబోయే రోజుల్లో విమానాశ్రయాలే కాకుండా సీ-ప్లేన్ ద్వారా ఎక్కడికక్కడ రవాణా సదుపాయాలు ఏర్పాటుచేసుకునే పరిస్థితి వస్తుంది. దానికి మనం కృషిచేయాల్సిన అవసరముంది. ఒక్క రూపాయి ఖర్చుపెట్టకుండా హైదరాబాద్‌లో శంషాబాద్ ఎయిర్‌పోర్టు తీసుకొచ్చాం. ఈరోజు ఆ విమానాశ్రయం వల్ల 18-20 శాతం వృద్ధిరేటు పెరిగే పరిస్థితి వచ్చింది. దేశంలో 800 ఫ్లయిట్లు ఉన్నాయి.. 275 హెలికాప్టర్లు ఉన్నాయి. ఈరోజు రామ్మోహన్ నాయుడుకు ఒకటే చెబుతున్నా. రాబోయే ఏడాది కాలంలో పది స్లీ-ప్లేన్స్ అభివృద్ధి చేయండి.. ఒకటి, రెండు సీ-ప్లేన్‌లను ఇక్కడే వాడుకునేందుకు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చాను. ఒకప్పుడు మొత్తం మనమే చేయాలనేది విధానం.. ఇప్పుడు ప్రభుత్వ విధానం.. మనం ఒక పాలసీ ఇస్తే ప్రైవేటు వ్యక్తులు వచ్చి పెట్టుబడులు పెట్టి సంపద సృష్టించే పరిస్థితికి వచ్చారు. దీన్నే మనం ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) విధానం అన్నాం. రోడ్లు వచ్చినా, విమానాశ్రయాలు వచ్చినా, విద్యుత్ వచ్చినా, అనేక మౌలిక వసతులు వచ్చినా అన్నీ పీపీపీలో వచ్చే పరిస్థితి వచ్చింది. భూసార స్థాయిని కూడా డ్రోన్ల ద్వారా, శాటిలైట్ల ద్వారా తెలుసుకునే పరిస్థితి వస్తుంది. పంట ఎంత వస్తుందో డ్రోన్ల ద్వారా అంచనా వేసి.. కోతలకు, మార్కెటింగ్‌కు ముందుగానే ఏర్పాట్లు చేసుకునే పరిస్థితి వస్తుంది. నాలెడ్జ్ ఎకానమీలో పెను మార్పులు వచ్చాయి. ఇంకా వస్తాయి. రాబోయే రోజుల్లో హార్డ్ వర్క్ కంటే స్మార్ట్ వర్క్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి. స్మార్ట్ వర్క్ వల్ల పదిరెట్లు ఎక్కువ పనిచేసే అవకాశం వస్తుంది. రియల్‌టైమ్ డేటాతో విప్లవాత్మక ప్రయోజనాలు ఉంటాయి. భవిష్యత్తులో ఏ నిర్ణయమైనా 80 శాతం కచ్చితత్వంతో తీసుకుంటే ఆ నిర్ణయం వల్ల మంచి ఫలితాలు వస్తాయి. టూరిజం వల్ల వైట్ కాలర్ జాబ్స్ వస్తాయి.

టూరిజానికి ఇండస్ట్రియల్ స్టేటస్ ఇచ్చాం. త్వరలోనే విధానం వస్తుంది. మంచి హోటళ్లు తీసుకొస్తాం. ఆతిథ్యానికి ప్రాధాన్యం ఇస్తాం. కోనసీమ, అరకు వంటి సుందర ప్రాంతాలు ఉన్నాయి. అరకులో ప్రకృతి సోయగాలను చూస్తూ కాఫీ తాగితే వచ్చే అనుభవం పారిస్‌లో రాదని చెబుతున్నా. రాష్ట్రంలో లా అండర్ ఆర్డర్ సమస్య ఉంటే టూరిజం రాదు. రౌడీలుంటే ఈ ప్రాంతానికి ఎవరూ రారు. ప్రశాంతమైన వాతావరణం ఉంటే ఆ ప్రశాంతమైన వాతావరణం కోసం ప్రపంచం మొత్తం వచ్చే పరిస్థితి వస్తుంది. పరిశ్రమలు వస్తాయి. మన భవిష్యత్తు బాగుంటుందని పేర్కొన్నారు.

మార్చి నుంచి..

సున్నిపెంటను తిరుపతి నివాస యోగ్యంగా చేస్తామని స్పష్టం చేశారు. గండికోట.. ప్రపంచంలో టాప్ టెన్ టూరిజం ప్రదేశాల్లో ఒకటి అని.. గండికోటలో సీ ప్లేన్ ఆపరేషన్లు ఉంటాయని తెలిపారు. మార్చి నుంచి సీ ప్లేన్ సర్వీసు సేవలు ప్రారంభమవుతాయని వెల్లడించారు. అరకు, లంబసింగి, కాకినాడ కలిపితే టూరిజంగా అభివృద్ధి చేస్తే ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందుతుందన్నారు. మనం ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా ఇతరులే మన దగ్గరకు వచ్చేలా టూరిజం డెస్టినేషన్ కు ప్రాధాన్యత ఇస్తామన్నారు. టూరిజం డెవలప్ చేస్తే ఫైవ్ స్టార్ హోటల్లు, హౌసెస్ వస్తాయని..




ఎకానమీ పెరుగుతుందని వివరించారు.

డ్రోన్ హబ్ గా ఓర్వకల్లు..

ఐదేళ్లలో వ్యవస్థలను జగన్ నాశనం చేశారని.. నిధులను డైవర్ట్ చేసి టోటల్ గా రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం సహకారం వల్ల రాష్ట్రం వెంటిలేటర్ నుంచి బయటపడిందన్నారు. పెన్నా, గోదావరి, వంశధార నదులు కలిపి రాయలసీమకు నీళ్లు తీసుకొస్తే.. బిగ్ ఛేంజర్ అవుతుందని వ్యాఖ్యానించారు. త్వరలోనే గుడ్ న్యూస్ వింటారని.. రాయలసీమలో అపారమైన వనరులు ఉన్నాయని.. వాటినన్నిటినీ ఉపయేగించుకుంటామని అన్నారు. ఓర్వకల్లును డ్రోన్ హబ్ గా చేసి ప్రపంచ దేశాలకు డ్రోన్ లు ఎగుమతి చేసేలా చేస్తామన్నారు.

వార్నింగ్..

ఆడ పిల్లల జోలికి వస్తే తమ ప్రభుత్వం ఏ మాత్రం సహించదన్నారు. పోలీసులు తోక జాడిస్తే అదే లాస్ట్ రోజు అవుతుందని.. ఫేక్ అకౌంట్లతో సభ్యత సంస్కారం మరిచిపోయి ప్రవర్తిస్తే ట్రీట్మెంట్ వేరేలా ఉంటుందని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. వైసీపీ వాళ్ల ఆడ బిడ్డల జోలికి వచ్చినా వదిలి పెట్టమని వార్నింగ్ ఇచ్చారు. బాబాయ్ ని చంపి గుండెపోటు అంటే తాను కూడా నమ్మానన్నారు. నారాసుర రక్త చరిత్ర అని తనపై బురద చల్లారని.. ఆ రోజు ముఖ్యమంత్రిగా ఉన్న నేను వారిని లోపలేసుంటే అప్పుడే అన్ని నిజాలు బయటపడేవన్నారు. మర్యాదగా ఉంటే మర్యాదగా ఉంటాం... ఆడబిడ్డల జోలికి వస్తే ఊరుకునేది లేదు అని హెచ్చరించారు. నేను ఒక నిర్ణయం తీసుకున్నానంటే ఎంత కఠినంగా ఉంటానో మీకు తెలుసు... 95 సీఎం అంటే ఏంటో ఇంకా కొంతమందికి అర్థం కావడంలేదు... అప్పటికింకా వీళ్లు పుట్టి ఉండరు... ఒకవేళ పుట్టినా గోలీలు ఆడుకుంటూ ఉంటారు... అందుకే 1995 సమయంలోని కాక వీళ్లకు తెలియదు అని వ్యాఖ్యానించారు. రౌడీయిజాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించలేది లేదని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు.

"తల్లి, చెల్లి అంటే ఏమాత్రం గౌరవం లేని వ్యక్తి జగన్. మాకు సభ్యత, సంస్కారం ఉన్నాయి. అయితే మృగాలను ఎలా నిలువరించాలో మాకు తెలుసు. రౌడీలు, గూండాల ఆటలు నా దగ్గర సాగవు. సోషల్ మీడియాలో ఇష్టానుసారం అసభ్యకర పోస్టులు పెడితే కఠిన చర్యలు ఉంటాయని గుర్తించాలి. వ్యక్తిత్వ హననానికి పాల్పడితే వదిలిపెట్టేది లేదు" అని స్పష్టం చేశారు.

## అమరావతిలో సీప్లేన్ డెమో మనందరికీ గర్వకారణం

-మొదటిపేజీ తరువాయి

ఎదురైన సమస్యలను పరిష్కరించి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు గారి సలహాలు, సూచనలతో ప్రస్తుతం సీప్లేన్ డెమోను రీలాంచ్ చేస్తున్నట్లు వివరించారు. ఈమేరకు విజయవాడలోని పున్నమి ఘాట్ వద్ద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీప్లేన్ డెమో కార్యక్రమానికి కేంద్ర మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ... చంద్రబాబు ఆశీస్సులతో తాను కేంద్ర మంత్రి కావడం, సివిల్ ఏవియేషన్ శాఖ బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ రంగంలోని అవకాశాలన్నింటినీ ఉపయోగించి భారతదేశాన్ని సివిల్ ఏవియేషన్ రంగంలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావాలని చంద్రబాబు తనకు సూచించారన్నారు. ఆయన సూచనలతో ఛాలెంజింగ్ గా పనిచేయాలని తన శాయశక్తులా కృషిచేస్తున్నట్లు వివరించారు. సివిల్ ఏవియేషన్ అంటే కేవలం ఎయిర్ పోర్టులు, ఎయిర్ ప్లేన్స్ మాత్రమే కాదని మంత్రి గుర్తుచేశారు. ఎయిర్ పోర్టులు లేనిచోట కొత్త వాటిని నిర్మించడం కొంత కష్టమైన పని అని, దీనికి అవసరమైన భూసేకరణ కష్టంగా మారిందని చెప్పారు. ఈ క్రమంలోనే సీప్లేన్ ద్వారా ప్రయాణికులను చేరవేసే ప్రత్యామ్నాయం ఆలోచించినట్లుతెలిపారు. మన దేశంలోని ఓ చిన్న జిల్లా పరిమాణంలో ఉండే మాల్దీవులలో వందలాది సీప్లేన్ లు నిత్యం ఎగురుతున్నాయని చెప్పారు. మాల్దీవులతో పోలిస్తే భారతదేశంలో సీప్లేన్లకు ఎంతో పొటెన్షియల్ ఉందని వివరించారు. ఈ విషయంలో ఏపీ సీఎం చంద్రబాబు సూచనలతో సీప్లేన్ లాంచింగ్ లో ఎదురవుతున్న సమస్యలపై నిపుణులతో చర్చించామన్నారు. అవరోధాలను అధిగమించి, నిపుణుల మార్గదర్శకాలతో ఈ రోజు అమరావతిలో సీప్లేన్ డెమో లాంచ్ చేస్తున్నామని మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఎక్కడెక్కడి నుంచో ఈ కార్యక్రమానికి వచ్చారని, వారందరికీ ధన్యవాదాలు అని మంత్రి చెప్పారు.

### చంద్రబాబుపై పొగడ్తల వర్షం

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తన ప్రసంగంలో ఏపీ సీఎం చంద్రబాబుపై పొగడ్తల జుల్లు కురిపించారు. ఆకాశంలో చంద్రుడు ఉంటే భూమికి పున్నమి వెలుగు అని, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ కు చంద్రబాబు వల్ల వెలుగు అని అన్నారు. చంద్రబాబు తన ఆలోచనలతో అసాధ్యాన్ని సుసాధ్యం చేసే గొప్ప నాయకుడని, ఆయన శిష్యుడ్ని కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. చంద్రబాబుతో కలిసి పనిచేయడమంటే జెట్ స్పీడ్ తో ముందుకు వెళ్లడమేనని, ఆయనను అందుకోవడం అంత తేలిక కాదని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సీప్లేన్ డెమో లాంచింగ్ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుని ఇంత చక్కగా నిర్వహించడం సంతోషకరమని రామ్మోహన్ నాయుడు చెప్పారు.

## రాష్ట్రానికి పెనుముప్పుగా డ్రగ్స్

-మొదటిపేజీ తరువాయి

డ్రగ్స్ మాఫియా, గంజాయి సాగు, సంబంధిత నేర కార్యకలాపాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించాలి. కొంతకాలం క్రితం విశాఖపట్నంలో సీజ్ చేసిన డ్రగ్స్ లింకులు విజయవాడలోని ఒక వ్యాపార సంస్థలో తేలాయి. ఇలాంటివి ఇంకా చాలా ఉన్నాయి. గత పాలనలో డ్రగ్ మాఫియా బాగా అభివృద్ధి చెందింది. నేరగాళ్లను కట్టడి చేసేందుకు కేంద్రం చర్యలు తీసుకోవాలి. దీనికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక అవసరం" అని జనసేనాని ట్వీట్ చేశారు. ఇప్పుడీ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## ఏపీలో డైవర్షన్ పాలిటిక్స్



-మొదటిపేజీ తరువాయి

అన్నారు. ఈ సందర్భంగా గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం శాంతిభద్రతల విషయంలో విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని గుడివాడ అమర్నాథ్ మండిపడ్డారు. వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలను అక్రమంగా అరెస్టులు చేస్తున్నారని ఆరోపించారు. నిజంగా వైసీపీ కార్యకర్త తప్పుడు పోస్టులు పెడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసులు చట్టం ప్రకారం వ్యవహరించాలని అన్నారు. తాము ఫిర్యాదు చేస్తే కనీసం రసీదు ఇవ్వలేదని.. సంతకం పెట్టి కూడా కొట్టేశారని మండిపడ్డారు అక్రమ అరెస్టులపై న్యాయ పోరాటం చేస్తామని చెప్పారు. విశాఖపట్నంలో పట్టుబడిన డ్రగ్స్ కంటైనర్ వెనుక ఎవరున్నారనేది తేల్చాలని అన్నారు. ఇప్పటికి జగన్‌పై ఆరోపణలు చేయడం సరికాదని చెప్పారు. తప్పు చేస్తే చర్యలు తీసుకోండి. కావాలని ఇబ్బందులు పెడితే వదిలే ప్రసక్తే లేదని గుడివాడ అమర్నాథ్ హెచ్చరించారు.

## నేడు ఒక అద్భుతం ఆవిష్కృతమైంది



ఏపీ టూరిజం చరిత్రలో నేడు మరో కీలక ఘట్టం నమోదైంది. సీఎం చంద్రబాబు, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు విజయవాడ నుంచి శ్రీశైలంకు సీప్లేన్ సర్వీస్ ను ప్రారంభించారు. ఈ డెమో కార్యక్రమంలో ఏపీ టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేశ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇవాళ ఇక అద్భుతాన్ని ఆవిష్కరించిన సందర్భం అని అభివర్ణించారు. అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల కాలంలోనే, నిరంతరం అనేక సంస్కరణలు చేపడుతూ... సంక్షేమాన్ని, అభివృద్ధిని ఏకకాలంలో ముందుకు తీసుకెళుతున్న సీఎం చంద్రబాబు కీర్తికిరీటంలో ఈ సీప్లేన్ ఒక కలికితురాయి అని పేర్కొన్నారు. "మనం జలయానం చేశాం, ఆకాశ యానం చేశాం... ఇవాళ మనం జలంతో పాటు, ఆకాశంలోనూ ప్రయాణించే వినూత్న కార్యక్రమం ప్రారంభించుకున్నాం. జలమార్గం ద్వారా ఆకాశమార్గంలోకి ప్రయాణించడం అనే ఈ సీ ప్లేన్ కార్యక్రమాన్ని ఆవిష్కరించడం కేంద్ర విమానయాన శాఖకు, ఏపీ టూరిజం శాఖకు గర్వకారణం. ఏపీకి 974 కిలోమీటర్ల పొడవైన సముద్ర తీర ప్రాంతం ఉంది. కృష్ణా, గోదావరి, పెన్నా వంటి జీవనదులు మనకున్నాయి. దాంతో పాటు అటవీప్రాంతం, ప్రకృతి రమణీయత ఉన్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. కానీ గడచిన ఐదేళ్లలో ఏపీ పర్యాటక రంగాన్ని సమూలంగా నాశనం చేసిన ఒక దుర్మార్గమైన ప్రభుత్వాన్ని చూశాం. ఇవాళ సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో, ఆయనకు సహకారంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో... ఏపీ టూరిజంను మళ్లీ పట్టాలెక్కించేందుకు కృషి చేస్తున్నారు. ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీ కూడా సహకారం అందిస్తున్నారు. ఈ సీ ప్లేన్ కార్యక్రమాన్ని సుస్థిరం చేసుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాం" అని వివరించారు.

# పదవుల పండగ!

-మొదటిపేజీ తరువాయి

అడ్వైజర్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ( స్టూడెంట్స్ ఎథిక్స్ అండ్ వాల్యూస్ )గా నియమించారు. అదేవిధంగా శాసన మండలి మాజీ చైర్మన్ మహమ్మద్ షరీఫ్ (టీడీపీ)కి అడ్వైజర్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ( మైనార్టీ అఫైర్స్ )గా నియమిస్తూ క్యాబినెట్ ర్యాంక్ హోదా కల్పించారు. అదేవిధంగా ఏపీ శెట్టి బలిజ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - కుడిపూడి సత్తిబాబు ( రాజమండ్రి - టిడిపి), ఏపీ గవర వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - మాల సురేంద్ర ( అనకాపల్లి - టిడిపి ), ఏపీ కళింగ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ రోనంకి కృష్ణం నాయుడు ( నరసన్నపేట - టిడిపి ), ఏపీ కొప్పుల వెలమ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్- పీవీజీ కుమార్ ( మాడుగుల - టిడిపి ), ఏపీ కురుబ - కురుమ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - దేవేంద్రప్ప ( ఆదోని - టిడిపి ), ఏపీ నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - ఆర్ సదాశివ ( తిరుపతి - టిడిపి ), ఏపీ రజక వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - సావిత్రి ( అడ్వొకేట్ - బీజేపీ ),

ఏపీ తూర్పు కాపు వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - పాలవలస యశస్వి ( శ్రీకాకుళం - జనసేన ), ఏపీ వాల్మీకి - బోయ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - కపట్రాల సుశీలమ్మ ( బోజమ్మ ) ( ఆలూరు - టిడిపి )ను నియమించారు. ఏపీ వన్యకుల క్షత్రియ ( వనేరెడ్డి, వన్నికాపు, పల్లి కాపు, పల్లి రెడ్డి) కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ - సి ఆర్ రాజన్ ( చంద్రగిరి -టిడిపి), ఏపీ యాదవ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - నరసింహ యాదవ్( తిరుపతి - టిడిపి ), ఏపీ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - చిలకలపూడి పాపారావు ( రేపల్లె - జనసేన), ఏపీ గౌడ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - వీరంకి వెంకట గురుమూర్తి ( పామర్రు - టిడిపి ), ఏపీ కోపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ లిమిటెడ్ - గండి బాబ్జి ( పెందుర్తి - టిడిపి), ఏపీ శిల్పారామం ఆర్ట్స్, క్రాఫ్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ విజయవాడ - మంజులా రెడ్డి రెంటిచింతల - ( మాచర్ల - టిడిపి), ఏపీ స్టేట్ బయో - డైవర్సిటీ బోర్డు - నీలాయపాలెం విజయకుమార్ (తిరుపతి - టిడిపి ), ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ - జీవి రెడ్డి ( మార్కాపురం - టిడిపి ), ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ - మన్నవ మోహన్ కృష్ణ ( గుంటూరు వెస్ట్ టిడిపి ), ఏపీ కల్చరల్ కమిషన్ - తేజస్వి పొడపాటి ( ఒంగోలు - టిడిపి), ఏపీ ఎన్విరాన్మెంట్ మ్యానేజ్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ - పొలంరెడ్డి దినేష్ రెడ్డి ( కోవూరు - టిడిపి ), ఏపీ ఫారెస్ట్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - సుజయ్ కృష్ణ రంగారావు ( బొబ్బిలి - టిడిపి ), ఏపీ గ్రంధాలయ పరిషద్ - గోనుగుంట్ల కోటేశ్వర రావు ( నరసరావుపేట - టిడిపి ), ఏపీ ఇండస్ట్రియల్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ - దేగల ప్రభాకర్ ( గుంటూరు ఈస్ట్ - టిడిపి ), ఏపీ ఖాదీ అండ్ ఇండస్ట్రీస్ బోర్డు ( కేకే చౌదరి - కోడూరు - టిడిపి ), ఏపీ మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - చిల్లపల్లి శ్రీనివాస రావు ( జనసేన ), ఏపీ రోడ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - ప్రగడ నాగేశ్వర రావు ( యలమంచిలి - టిడిపి ), ఏపీ స్టేట్ అగ్రికల్చర్ మిషన్ - మరెడ్డి శ్రీనివాస రెడ్డి ( ఒంగోలు - టిడిపి ), ఏపీ స్టేట్ ఆక్వా కల్చర్ డెవెలప్మెంట్ అథారిటీ - ఆనం వెంకట రమణా రెడ్డి ( నెల్లూరు రూరల్ - టిడిపి ), ఏపీ స్టేట్ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ - రఘురామ రాజు గొట్టిముక్కల ( విజయవాడ సెంట్రల్ - టిడిపి ), ఏపీ స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ - సావల దేవదత్ (తిరువూరు - టిడిపి ), ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ - రావి వెంకటేశ్వర రావు ( గుడివాడ - టిడిపి ), ఏపీ ఉమెన్స్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ - కావాలి గ్రీష్మ ( రాజాం - టిడిపి ) ఏపీఎస్ఆర్టిసి రీజనల్ బోర్డు చైర్మెన్ ( దోన్ను దొర - టిడిపి( విజయనగరం జోన్ ) , రెడ్డి అప్పల నాయుడు - జనసేన( విజయవాడ జోన్ ), సురేష్ రెడ్డి - బీజేపీ( నెల్లూరు జోన్ ) , పోలా నాగరాజు - టిడిపి ( కడప జోన్ ), ఏపీ హ్యాండ్ లూమ్ కోపరేటివ్ సొసైటీ - సజ్జా హేమలతా ( చీరాల - టిడిపి )లను నియమించారు. వీరితో పాటు ఏపీ నాటక అకాడమీ - గుమ్మడి గోపాల కృష్ణ ( పామర్రు - టిడిపి ), ఎన్టీఆర్ వైద్య సేవ - సీతారామ సుధాకర్ ( విశాఖపట్నం సౌత్ - టిడిపి ), స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ మిషన్ - కొమ్మారెడ్డి పట్టాభి రామ్ ( విజయవాడ వెస్ట్ - టిడిపి ), అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - స్వామినాయుడు ఆలాడ ( అమలాపురం - టిడిపి ), అనంతపూర్ - హిందూపూర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - టి.సి. వరుణ్ - అనంతపూర్ - జనసేన ), అన్నమయ్య అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - రూపానంద రెడ్డి ( కోడూరు - టిడిపి ), బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - సలగల రాజశేఖర్ బాబు ( బాపట్ల - టిడిపి ), బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - తెంటు లక్ష్మి నాయుడు ( బొబ్బిలి - టిడిపి ), చిత్తూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - కే. హేమలత ( చిత్తూరు - టిడిపి ), కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - తుమ్మల రామస్వామి ( కాకినాడ - జనసేన ), కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - సోమిశెట్టి వెంకటేశ్వర్లు ( కర్నూలు - టిడిపి ), మచిలీపట్టణం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - మట్టా ప్రసాద్ ( మచిలీపట్నం - బీజేపీ ), నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ( నెల్లూరు రూరల్ - టిడిపి ), రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - బోడ్డు వెంకటరమణ చౌదరి ( రాజానగరం - టిడిపి), శ్రీకాకుళం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - కోరికన రవికుమార్ ( శ్రీకాకుళం - జనసేన ), విశాఖపట్నం మెట్రో రీజియన్ డెవెలప్మెంట్ అథారిటీ - ప్రణవ్ గోపాల్ ( విశాఖపట్నం ఈస్ట్ ), ఏపీ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ - ముస్తాక్ అహ్మద్ ( నంద్యాల టిడిపి ), ఏపీ ఆర్య వైశ్య వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - డి. రాకేష్ ( విజయవాడ వెస్ట్ - టిడిపి), ఏపీ క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - వి. సూర్యనారాయణ రాజు ( కనకరాజు సూరి ) ( భీమవరం - జనసేన ), ఏపీ స్టేట్ కాపు వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - కొత్తపల్లి సుబ్బారాయుడు ( నరసాపురం - జనసేన), ఏపీ మాదిగ వెల్ఫేర్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ - ఉండవల్లి శ్రీదేవి ( తాడికొండ - టిడిపి ), ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ - డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్ ( ఒంగోలు - జనసేన ), ఏపీ గిరిజన కోపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ - కిడారి శ్రావణ్ ( అరకు వ్యాలీ - టిడిపి ) లను నియమించారు.

## వైసీపీకి మరో షాక్.. బీజేపీలోకి కన్నబాబు?

**ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్టీతో అంటీముట్టనట్టు వ్యవహరిస్తున్న కన్నబాబు**

**జిల్లా అధ్యక్ష పదవి అప్పగించినా అదే తీరు**

**బీజేపీలో చేరేందుకు ఢిల్లీ స్థాయిలో మంతనాలు**

సార్వత్రిక ఎన్నికల్లో దారుణ పరాభవం తర్వాత వైసీపీకి వరుసగా ఎదురుదెబ్బలు తగులుతూనే ఉన్నాయి. ఆ పార్టీ నేతలు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నారు. తాజాగా, కాకినాడ జిల్లా వైసీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి కురసాల కన్నబాబు పార్టీని వీడేందుకు సిద్ధమైనట్టు వార్తలు వస్తున్నాయి. ఓటమి తర్వాత ఆయన పార్టీతో అంటీముట్టనట్టు వ్యవహరిస్తున్నారు. క్యాడర్‌కు దూరంగా ఉంటూ వస్తున్నారు. ఎన్నికల్లో పార్టీ ఓటమి తర్వాత కన్నబాబుకు జగన్ జిల్లా పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించినప్పటికీ ఆయన మాత్రం పెద్దగా క్రియాశీలంగా కనిపించడం లేదు. మీడియా ముందుకు కూడా రావడం లేదు. వైసీపీకి భవిష్యత్తు లేకపోవడంతో పార్టీ మారాలని నిర్ణయించుకున్నారని, టీడీపీ, జనసేన పార్టీల్లో చేరే అవకాశం లేకపోవడంతో జాతీయ పార్టీ అయిన బీజేపీలో చేరేందుకు సిద్ధమవుతున్నారన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఈ మేరకు ఢిల్లీ స్థాయిలో మంతనాలు జరుపుతున్నట్టు జోరుగా ప్రచారం జరుగుతోంది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794